بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡم     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **9**

సంచిక : **24**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**13 జూన్ 2024 క్రీ, శ. 13 ఎహ్సాన్ 1403 హి, శ.**

**06 జుల్ హజ్జ్ 1445 హి,ఖ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اسۡتَجِيۡبُوۡا لِلّٰهِ وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاكُمۡ لِمَا يُحۡيِيۡكُمۡ (سورۃ الانفال:25)

**అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.**

**( అల్అన్ఫాల్: 25)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

**ఖుర్ఆన్ పట్ల అభిమానంను చాటకుండా రాత్రింభవళ్ళు ఇతర గ్రంథాలలో మునిగిపోయే వ్యక్తి అవిశ్వాసుడనబడును.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

ఒకవేళ మన వద్ద ఖుర్ఆన్ కరీం కాకుండా కేవలం ఈ హదీస్‌ల గ్రంథాలే ఉండి, అవే మన అత్యున్నత విశ్వాసం మరియు నమ్మకంనకు ప్రమాణికముగా కోలువబడుచున్నచో మనం ఇతర జాతుల ప్రజలకు సిగ్గుతో ముఖాన్ని కూడ చూపించలేక పోయేవారము. నేను ఖుర్ఆన్ అనే పదాన్ని పరిశీలించి చూశాను. అప్పుడు ఈ శుభప్రదమైన పదంలో ఒక శక్తివంతమైన భవిష్యవాణి ఉన్నదని అర్థమైనది. అదేమనగా ఈ ఖుర్ఆన్‌యే చదువబడుటకు యోగ్యమైన గ్రంథం. ఒకానొక కాలంలో ఇదియే అన్నిటి కంటే ఎక్కువగా చదువబడుటకు యోగ్యమైనదై ఉండును. వాస్తవానికి ఇతర గ్రంథాలు కూడ చదవబడుటకు ఈ గ్రంథముతో పోడిపడును. ఆ కాలంలో ఇస్లాం గౌరవాన్ని కాపాడుటకు మరియు అసత్యాన్ని స్పష్టముగా చూపించుటకు ఈ గ్రంథమే చదవబడుటకు యోగ్యమైనదై ఉండును. ఇతర గ్రంథాలు వదిలివేయుటకు అనువైనవై ఉండును. ఫుర్ఖాన్ అంటే కూడ ఇదే అర్థం. అనగా ఈ గ్రంథమే సత్యం మరియు అసత్యంల మధ్య గల వ్యత్యాసంను స్పష్టముగా చూపును. హదీస్ గ్రంథములు గాని, మరే ఇతర గ్రంథాలు గాని ఈ స్థాయి ప్రామాణికతను కల్గియుండవు. (మరల ఎంతో ఉత్సాహంగా మరియు బలంగా ఇలా తెలిపారు) ఇకపై ఇతర గ్రంథాలన్నింటిని వదిలి వేయండి. రాత్రింభవళ్ళు ఈ దైవ గ్రంథాన్నే పారాయణం చేయండి. ఖుర్ఆన్ పట్ల అభిమానంను చాటకుండా రాత్రింభవళ్ళు ఇతర గ్రంథాలలో మునిగిపోయే వ్యక్తి అవిశ్వాసుడనబడును. మన జమాఅత్ సభ్యులు ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయడం మరియు భావజాలంను తెలుసు కోవడం కోసం మనస్సును, ఆలోచనలను కేంద్రీకరించాలి. హదీస్‌లలో పరిశోధనలు చేయడం మానుకోవాలి. అహదీస్ లను బోధించినట్లుగా, వివరించినట్లుగా ఖుర్ఆన్ కరీంను వివరించక పోవడం, బోధించక పోవడం ఎంతో దురదృష్ట కరం. నేటి కాలంలో ఖుర్ఆన్ కరీం అనే ఆయుధాన్ని మీరు చేత పట్టినప్పుడే మీకు విజయం లభిస్తుంది. ఈ తేజస్సు ముందు ఏ అంధాకారము కూడ నిలబడలేదు. **(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 9, ఎడిషన్ 2018 ఖాదియాన్)**

**మస్జిద్ విశ్వాసులు సమావేశ మయ్యే ప్రాంతం. దుఆలు మరియు దైవస్మరణ చేసుకొను చోటు. ఇలాంటి ప్రాంతాల నుండి స్వచ్ఛమైన దైవాభిమానం గల ఏ వ్యక్తి కూడ దూరంగా ఉండలేడు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అల్ హజ్జ్ అధ్యాయపు 27వ సూక్తి **వ ఇజ్ బవ్వానా లి ఇబ్రాహీమ మకాన బైతి అన్ లా తుష్రిక్ బి షైయిఅన్ వ్వ తహ్హిర్ బైతియ లిత్తాఇఫీన వల్ ఖాయిమీన వర్రుక్కాఇ స్సుజూద్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

వాస్తవమేమనగా ప్రపంచంలో ఉన్నటు వంటి మస్జిద్‌లన్నియు కూడ అల్లాహ్ గృహములే. ఎందుకనగా అవి అల్లాహ్‌ను స్మరించుకొనుటకు ప్రత్యేకంగా నిర్మించ బడుతాయి. బైతుల్లాహ్ (ఖానకాబా)కు ప్రతి రూపాలుగానే అల్లాహ్ తాలా వాటిని ప్రకటించాడు. అందువలన ఈ ఆదేశం కేవలం బైతుల్లాహ్(ఖాన కాబా)కే ప్రత్యేకించ బడకుండా ప్రతి మస్జిద్‌కు పరోక్షముగా వర్తిస్తుంది.

ఒకవేళ ఈ కోణంలో చూసినచో మనకు తెలియునట్టి అంశాలేమనగా, ఈ సూక్తిలో మస్జిద్‌లకు మూడు ప్రత్యేక లక్ష్యాలను ఆపాదించడమైనది.

1) మస్జిద్‌ల నిర్మాణం నుండి బాటసారులు ప్రయోజనాన్ని పొంద వచ్చును.

2) నగరంలో ఉన్నటు వంటి ప్రజలు కూడ మస్జిద్‌ల నిర్మాణం నుండి ప్రయోజనాన్ని పొందవచ్చును.

3) సాస్టాంగం (సజ్దా)మరియు శిరస్సు వంచి విధేయతను చూపుట (రుకూ) వంటివి చేయడం కోసం అనగా అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం కోసం తమ జీవితాలను అంకితం చేయువారు మరియు సంపూర్ణ విశ్వాసంను కల్గియున్న వారు ప్రయోజనాలు పొందడం కోసం మస్జిద్‌లను నిర్మించడం జరుగుతుంది.

బాటసారులు మస్జిద్‌ల నుండి ఎలాంటి ప్రయోజనాలను పొందవచ్చును అనగా ఒకవేళ వారికి బస చేయుటకు స్థావరాలు లభించనిచో వారు కొన్ని రోజుల వరకు మస్జిద్‌లో ఉంటూ తమ ఇబ్బందులను దూరం చేసుకోవచ్చును. ఇక నగర వాసులు మస్జిద్ అల్లరులు, అలజడులకు దూరంగా ఉంటుంది కావున వారు అందులో కూర్చొని ప్రశాంతతో, నిర్మలత్వం తో దుఆలు చేసుకుంటూ, తమ దైవాన్ని తమ కోరికలను తీర్చమని వేడుకుంటూ ప్రయోజనం పొందవచ్చు. అదే విధముగా తమ జీవితాలను ధార్మిక సేవకు అంకితం చేయువారి అనలైన నివాసం కూడ మస్జిద్‌యే అవుతుంది. ఎందుకనగా మస్జిద్ విశ్వాసులు సమావేశ మయ్యే ప్రాంతం. దుఆలు మరియు దైవస్మరణ చేసుకొను చోటు. ఇలాంటి ప్రాంతాల నుండి స్వచ్ఛమైన దైవాభిమానం గల ఏ వ్యక్తి కూడ దూరంగా ఉండలేడు. కాని ఇక్కడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, జాతి ప్రయోజనాలను చేకూర్చు పనులు కూడ దైవస్మరణకు ప్రతిరూపాలుగా పిలువ బడుతాయి. అవి ఖజా (తీర్మాణ) పరమైన అంశాలు గాని లేదా తగాదాలు, అల్లరుల పరిష్కారానికి చెందినవైనను, విద్యాపరమైన లేదా ముసల్మానుల పురోగతి, తిరోగతులకు చెందిన అంశాలైనను .

**(9వ పేజిలో)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణులు రెండు గ్రూపులుగా కూర్చొని ఉన్నారు. ఒక గ్రూపులో హజ్రత్ ఆయిషా రజి, హఫ్సా రజి, సఫియా రజి, సౌదా రజిలు ఉండగా, మరొక గ్రూపులో ఉమ్మే సల్మా రజి మరియు ఇతర సతీమణులు ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజిను ఎక్కువగా ఇష్టపడుతారని ముసల్మానులకు తెలిసింది. కావున ఎవరైన తమ వద్ద ఉన్న ఏదేని వస్తువును కానుకగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఇవ్వాలనుకున్నచో వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజి ఇంటికి వచ్చే రోజు వరకు ఎదురు చూసేవారు.

హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలీ ఉల్లాహ్ షా రహ్మాహుల్లాహ్ తాలా ఇలా పేర్కొన్నారు. ఇమాం ఇబ్నే హజర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణా ప్రదమైన సుగుణాలను గూర్చి ఒక ఆసక్తి కరమైన ప్రస్తావన చేశారు. అదేమనగా, కానుకలు గాని, బహుమానాలు గాని పంపించే విషయంలో ఎలాంటి విధి విధానాలు, అభిప్రాయాలను ఇవ్వకూడదు . ఇది సర్వోచితమైన లక్షణం. ఒకవేళ హుజూర్ (స) ఏ శ్రీమతి ఇంట్లో ఉన్నారో ఆ శ్రీమతి ఇంటికే కానుకలు మరియు బహుమతులను పంపించడం సరికాదని హుజూర్(స) అనుచరులకు సూచించినచో అందులో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కానుకల పట్ల ఆసక్తి చూపుతున్నారనే అర్థం వచ్చేది. అందుకే హుజూర్ (స) ఈ విషయంలో మౌనంగా ఉండి పోయారు. అలా చెప్పడాన్ని ఇష్టపడలేదు. కానుకలు ఇవ్వడం ఇవ్వకపోవడంలో ప్రతి వ్యక్తి స్వతంత్రుడు. మెచ్చిన వ్యక్తికి ఇచ్చుకోవచ్చును లేదా ఇవ్వకపోవచ్చును. ఇలాంటి విషయాలలో ప్రమేయాన్ని చూపడం లేదా ఆసక్తిని కనబర్చడం వంటివి మనస్థత్వ స్వభావం మరియు సర్వోన్నత సుగుణాలకు విరుద్ధం. మహిళలు ధర్మబద్ధత విషయంలో కూడ పొరపాటు పడుతుంటారు. ధర్మబద్ధత భర్తకు సంబంధించింది కాని, ఇతరుల ఇష్టానికి సంబంధించినది కాదు.

**(బుఖారి, కితాబుల్ హిబా...)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఉహద్ యుద్ధంలో అబూసుఫ్యాన్ నినాదాలు చేయు అంశంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. ఆ క్రమంలో అతడు తన విగ్రహాల గొప్పతనాన్ని కొనియాడసాగాడు. ఆ సమయంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో అల్లాహ్ తాలా పట్ల ఉన్నటు వంటి పౌరుషం ఉప్పొంగింది. అట్టి పౌరుషాన్ని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంత గొప్పగా ప్రదర్శించారో నేను ముందుగానే ప్రస్తావించాను. అంతటి సంక్లిష్ట పరిస్థితులలో కూడ అల్లాహ్ పేరు గొప్పతనాన్ని చాటుతూ నినాదాలు చేశారు.

హజ్రత్ హంజలా రజి గారి వీరమరణంను గూర్చిన ప్రస్తావన కూడ గలదు. ఈ యుద్ధంలోనే ఒక అనుచరుడి విరోచిత పోరాటం, ధైర్యశాలి మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి అభిమానంలో తమ ప్రాణాలను కూడ అర్పించిన ఘటనకు చెందిన ప్రస్తావన కూడ గలదు.

హజ్రత్ సఅద్ బిన్ అబీ రబిఅ రజి అమరుడైన ఘటన కూడ గలదు. హజ్రత్ సఅద్ బిన్ రబీఅ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో అమరులైనారు. ఉహద్ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " సఅద్ బిన్ అబి రబీఅ రజిను గూర్చిన సమాచారం నా వద్దకు ఎవరు తీసుకవస్తారు?" అని అడిగారు. ఒక వ్యక్తి నేను తీసుకవస్తాను అని సమాధానం ఇచ్చాడు.

నా ముస్లిం సోదరులకు నా సలాంలు తెలుపుము. నా బంధువు మిత్రులు మరియు తెగవారికి ఈ సందేశాన్ని అందించుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మన మధ్యలో అల్లాహ్ తాలా తరుపున ఒక గొప్ప న్యాసముగా ఉన్నారు. మేము మా ప్రాణాలను అడ్డువేసి ఈ గొప్ప న్యాసమును కాపాడుతూ వచ్చాము. ఇక మేము వెళ్ళుచున్నాము. ఈ న్యాసపు రక్షణ బాధ్యతలు ఇక మీకు అప్పగిస్తున్నాము. ఈ క్రమంలో మీరు ఆ న్యాసపు రక్షణలో ఎలాంటి బలహీనతలు చూపకూడదు.

ఇప్పుడు నేను కొంత మంది మృతుల పరోక్ష జనాజ నమాజ్‌లను చదివిస్తాను. మొదటి ప్రస్తావన యెమెన్‌కు చెందిన గౌరవనీయమైన డాక్టర్ మన్సూర్ షబూతి గారిది. అతను 26 జనవరి 2024 63 సంవత్సరాల వయస్సులో జైలులో ఉండగా మరణించాడు. రెండవ ప్రస్తావన, గౌరవనీయులైన సలావుద్దీన్ ముహమ్మద్ సలేహ్ అబ్దుల్ ఖాదిర్ ఒదేహ్ గారిది. జనవరి 31న ఆయనకు గుండె పోటుతో 85 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో ఆపరేషన్ సమయంలో ఆయన కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 9 ఫిబ్రవరి 2024 ( 9 తబ్లీఘ్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఉహద్ యుద్ధంలో అబూసుఫ్యాన్ నినాదాలు చేయు అంశంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. ఆ క్రమంలో అతడు తన విగ్రహాల గొప్పతనాన్ని కొనియాడసాగాడు. ఆ సమయంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో అల్లాహ్ తాలా పట్ల ఉన్నటు వంటి పౌరుషం ఉప్పొంగింది. అట్టి పౌరుషాన్ని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంత గొప్పగా ప్రదర్శించారో నేను ముందుగానే ప్రస్తావించాను. అంతటి సంక్లిష్ట పరిస్థితులలో కూడ అల్లాహ్ పేరు గొప్పతనాన్ని చాటుతూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో మరికొన్ని కథనాలను మీ ముందు ప్రస్తావించుతాను. హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి ఇలా తెలిపారు. " అహదీస్‌లలో ఇలా పొందుపర్చడం జరిగింది. ఉహద్ యుద్ధంలో అబూసుఫ్యాన్ ఎలుగెత్తి **లనా ఉజ్జా వలా ఉజ్జాలకుం** అనగా మాకు సహాయం చేయడానికి మా ఉజ్జా ఉన్నాడు. కాని మీకు సహాయం చేయడానికి ఎలాంటి విగ్రహం లేదు అని నినాదించగానే , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులతో **లనా మౌలా వలా మౌలా లకుం** అనగా మాకు స్నేహితుడు, సహాయకుడిగా మా సజీవుడైన, సదా జీవితం గల అల్లాహ్ ఉన్నాడు, కాని మీకే ఎలాంటి స్నేహితుడు మరియు సహాయకుడు లేడు అని నినాదింపజేశారు. " మరల ఇలా తెలిపారు. " ఇది అంత మౌలానా అనే పదానికి ఎంత గొప్ప ఆచరణాత్మక నిదర్శనమో చూడండి. ఖడ్గాల నీడలో కూడ వారు అల్లాహ్‌యే మా సంరక్షకుడు అని చాటిచెప్పారు. "

(తఫ్సీరే కబీర్, సంపుటి 2, పేజి 660, ఎడిషన్ 2004)

హుజూర్ రజి మరొకచోట ఇలా తెలిపారు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే శబ్ధం ముసల్మానుల చెవిలో పడగానే వారు వెంటనే వెనుకకు తిరిగి వచ్చి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పడి ఉన్నటు వంటి శవాలను ప్రక్కకు జరిపి చూడగా, హుజూర్ (స) ప్రాణాలతో ఉన్నారని, శ్వాస తీసుకుంటున్నారని తెలిసింది. ఆ సమయంలో ముందుగా హుజూర్ (స) తల కవచము యొక్క మొలను తొలిగించడం జరిగింది. ఆ మొల బయటికి రాలేదు. చివరికి ఒక అనుచరుడు తమ దంతాలతో బయటికి తీశాడు. ఫలితముగా వారి రజి రెండు దంతాలు విరిగిపోయాయి. ఆ తరువాత హుజూర్ (స) ముఖముపై నీటిని చల్లడం జరిగింది. అప్పుడు హుజూర్ (స) స్పృహలోకి వచ్చారు. అనుచరులలో అధికులు చెల్లాచెదురైనారు. కేవలం కొంత మంది అనుచరులతో కూడిన ఒక బృందం మాత్రమే హుజూర్ (స) వద్ద ఉన్నది. హుజూర్ (స) వారితో ఈ పరిస్థితులలో మనం పర్వతపు ఒక అంచువైపు వెళ్ళినచో బాగుంటుంది అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) వారిని తీసుకొని పర్వతపు అంచుకు వెళ్ళారు. మిగిలిన ముస్లిం సైన్యం కూడ నెమ్మది నెమ్మదిగా ఏకమవుతుంది. అవిశ్వాసుల సైన్యం వెనుదిరిగి వెళ్ళుచుండగా అబూసుఫ్యాన్ గట్టిగట్టిగా అరుస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరును ప్రస్తావించుతూ మేము వారిని హతమార్చినాము అని అన్నాడు. అందుకు అనుచరులు సమాధానం ఇవ్వడానికి సిద్ధమైనారు కాని హుజూర్ (స) వారిని అడ్డుకున్నారు. ఆపై "ఇది సమయం కాదు. మన సైన్యం చెల్లాచెదురైనది. కొందరు అమరులైనారు. కొంత మంది గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. మనం కొంత మందిమే ఇక్కడ ఉన్నాము. పైగా అలసిపోయి ఉన్నాము. అన్యారాధుల సైన్యంలో 3వేల మంది ఉన్నారు. వారందరు క్షేమముగానే ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో సమాధానం ఇవ్వడం శ్రేయస్సుకరం కాదు. ఒకవేళ వారు నన్ను చంపారని అరిచినచో అరవనివ్వండి" అని అన్నారు. అందువలన అనుచరులు హుజూర్ (స) ఆదేశం మేరకు మౌనంగా ఉండిపోయారు. అబూ సుఫ్యాన్‌కు తిరిగి సమాధానం లభించనందున అతడు మేము అబూబకర్ రజిను కూడ హతమార్చినాము అని అరిచాడు. అప్పుడు కూడ హుజూర్ (స) అనుచరులను సమాధానం ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఆపై "మౌనంగా ఉండండి, అతడు అరుస్తున్నచో అరవనివ్వండి" అని అన్నారు. అందువలన అనుచరులు మౌనంగా

ఉండిపోయారు. అబూసుఫ్యాన్‌కు అప్పుడు కూడ ఎలాంటి సమాధానం రాకపోవడం మేము ఉమర్ రజిను హతమార్చినాము అని అరిచాడు. హజ్రత్ ఉమర్ రజి చాలా ఆవేశపరుడు. కావున వారు సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడ్డుకున్నారు. తరువాత వారు తెలిపారు.” అనగా హజ్రత్ ఉమర్ రజి తరువాత ఇలా తెలిపారు. “ మీరు ఉమర్‌ను చంపామని అరుస్తున్నారు, కాని ఉమర్ ఇప్పుడు కూడ మీ తలలను నరకడానికి సిద్ధముగా ఉన్నాడు” అని నేను సమాధానం ఇవ్వాలనుకున్నాను. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి కూడ సమాధానం ఇవ్వకూడదని అడ్డుకున్నారు. ఎవరు కూడ సమాధానం ఇవ్వకపోవడంతో అబూసుఫ్యాన్ మరల గొంతెత్తి **ఊఉలు హుబల్, ఊఉలు హుబల్** అనగా ఏ హుబల్ విగ్రహాన్ని అబూసుఫ్యాన్ పెద్దది అని భావించాడో అది గొప్పదని అరిచాడు. హుబల్ వైభవం గొప్పది. (అనగా చివరికి మా హుబల్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి మిత్రులను చంపివేసింది) అనుచరులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాట్లాడవద్దని, సమాధానం ఇవ్వవద్దని అడ్డుకుంటున్నారు కావున అప్పుడు కూడ మౌనంగానే ఉండిపోయారు. కాని దేవుని ఆ ప్రవక్త, ఎవరైతే తన మరణ వార్త విని కూడ మౌనంగా ఉండండి, సమాధానం ఇవ్వకూడదని, హజ్రత్ అబూబకర్ రజి మరణవార్త విని కూడ మౌనంగా ఉండండి, సమాధానం ఇవ్వకండి అని, హజ్రత్ ఉమర్ రజి మరణవార్త విని కూడ మౌనంగా ఉండండి, సమాధానం ఇవ్వకండి, మన సైన్యం చెల్లాచెదురైనది, శత్రువులు మరల ఎక్కడ దాడి చేస్తారో, మౌనంగా వింటూ ఉండండి అని అన్నారో,

ఆ పవిత్ర ప్రవక్త చెవికి ఊలు హుబల్, ఊ లు హుబల్ హుబల్ వైభవం గొప్పది, హుబల్ వైభవం గొప్పది అనే నినాదం వినపడిందో అప్పుడే ఆ ప్రవక్తలో ఉన్నటు వంటి ఏకేశ్వరత్వపు ఉత్సాహం ఉప్పొంగిపోయింది. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిష్ట, అబూబకర్ రజి మరియు ఉమర్ రజిల ప్రతిష్టలు గాని కావు. ఇప్పుడు కేవలం అల్లాహ్ తాలా వైభవానికి చెందిన ప్రతిష్టయే ప్రధానం. అందుకే మీరెందుకు సమాధానం ఇవ్వడం లేదని చాలా ఉద్వేగంతో అన్నారు. అప్పుడు అనుచరులు ఓ రసూలుల్లాహ్ (స)! మేము ఏమని సమాధానం ఇవ్వాలి? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అల్లాహు అజ్జ వ జల్లా, అల్లాహు అజ్జ వ జల్లా అని సమాధానం ఇవ్వండి అని అన్నారు. హుబల్ ఎంతది?. అల్లాహ్ తాలా వైభవమే గొప్పది. అల్లాహ్ తాలా వైభవమే గొప్పది. హుజూర్ (స) ఎంతటి ఏకేశ్వరత్వపు ఉత్సాహాన్ని ప్రదర్శించారో చూడండి.

మీరు సమాధానం ఇవ్వకండి అని హుజూర్ (స) మూడుసార్లు అనుచరులను అడ్డుకున్నారు. తద్వారా హుజూర్ (స)కు ఆపదను గూర్చిన పూర్తి అవగాహన ఉన్నదని అర్థమవుతుంది. ఇస్లామీయ సైన్యం చెల్లాచెదురైన విషయం మరియు చాలా తక్కువ మంది తమ వద్ద ఉన్నారనే విషయం కూడ హుజూర్ (స)కు తెలుసు. వారిలో కూడ చాలా మంది గాయపడ్డారు, మిగిలిన వారు అలసిపోయి ఉన్నారు. ఒకవేళ శత్రువులకు ఇస్లామీయ సైన్యపు ఒక బృందం ఇక్కడ ఏకమై ఉన్నదని తెలిసినచో వారు ఈ బృందంపై ఎక్కడ దాడి చేస్తారో అనే ఆలోచనకూడ ఉన్నది. అయినా కూడ ఇలాంటి పరిస్థితులలో దేవుని ప్రతిష్టకు చెందిన అంశం రాగానే హుజూర్ (స) మౌనంగా ఉండడాన్ని తట్టుకోలేక పోయారు. అందుకే శత్రువులకు తెలిసిన, తెలువక పోయినా, వారు దాడి చేసినా, తమను నాశనం చేసినా, ఈ విషయంలో మాత్రం మౌనంగా ఉండలేమని నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) అనుచరులతో “ మీరు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదు?, **అల్లాహు అజ్జ వ జల్లా, అల్లాహు అజ్జ వ జల్లా** అని నినాదించండి” అని ఆవేదన వ్యక్తం చేశారు. **(తఫ్సీరే కబీర్, సంపుటి 10, పేజి 341-342, ఎడిషన్ 2004).**

ఈ వివరణాత్మక అంశం మొత్తాన్ని హుజూర్ (రజి) కౌసర్ అధ్యాయపు వివరణలో తెలిపారు. ఆ విశ్లేషణను పూర్తిగా చదవాలనుకున్నచో తఫ్సీర్ కబీర్‌లో చదవచ్చును. చాలా విషయాలు తెలుస్తాయి, విజ్ఞానం కూడ పెరుగుతుంది.

మరొక చోట హుజూర్ (రజి) ఇలా తెలిపారు. మక్కాకు చెందిన ఏయే నాయకులు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చంపాలని చూశారో వారి పేరును ప్రస్తావించేవారు నేడు ఈ ప్రపంచంలో ఎవరైన ఉన్నారా?. ఉహద్ మైదానంలో అబూసుఫ్యాన్ “ మీలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉన్నారా?” అని అరుస్తూ ప్రశ్నించాడు. అందుకు ఎలాంటి సమాధానం రాకపోవడంతో అతడు మరల “ మేము ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చినాము” అని పలికాడు. ఆ తరువాత అతడు “ మీలో అబూబకర్ రజి ఉన్నారా? ” అని ప్రశ్నించాడు. అందుకు కూడ అతనికి ఎలాంటి సమాధానం రాకపోవడంతో మరల అతడు “ మేము అబూబకర్ రజిను కూడ హతమార్చినాము” అని పలికాడు. ఆ తరువాత అతడు “ మీలో ఉమర్ రజి ఉన్నారా?” అని ప్రశ్నించాడు. అందుకు కూడ అతనికి ఎలాంటి సమాధానం రాకపోవడంతో మరల అతడు “ మేము ఉమర్ రజిను కూడ హతమార్చినాము” అని పలికాడు. **(బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వతు ఉహద్)** కాని ఈ రోజు మీరు ప్రపంచపు నలు దిక్కులకు వెళ్ళండి, ఆనాడు అరిచినటువంటి అన్యారాధుల నాయకుడి తోటి నాయకుడైన అబూజహల్‌ను గూర్చి మీలో అబూజహల్ ఉన్నడా? అని అడిగి చూడండి. (ఎలాంటి సమాధానం రాదు. అందుకు భిన్నముగా) మీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరును పిలిచినచో కోట్లాది మంది ప్రజలు గొంతెత్తి సమాధానం ఇచ్చేదరు. ప్రపంచం మొత్తం అవును ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాలో ఉన్నారు అని సమాధానం ఇవ్వడాన్ని మనం చూడవచ్చును. ఎందుకనగా హుజూర్ (స) ప్రాతినిధ్యం వహించే సౌభాగ్యము మనకు లభించింది. కాని అబూజహల్‌ను గూర్చి పిలిచినచో ప్రపంచపు ఏ కోన నుండి కూడ సమాధానం వచ్చినట్లు మీకు వినిపించదు. అబూజహల్ వారసత్వం నేటికి ప్రపంచంలో కొనసాగుతున్నది. కాని ఏ ఒక్కరికి కూడ నేను అబూజహల్ వారసుడిని అని చెప్పుకునే ధైర్యం లేదు. బహుశా ఉత్బా, షయిబాల వారసులు కూడ నేడు ప్రపంచంలో ఉండవచ్చును. కాని ఎవరు కూడ మేము ఉత్బా, షయిబాల వారసులము అని చెప్పుకోవడానికి ముందుకు రారు. (తఫ్సీరే కబీర్, సంపుటి 2, పేజి 290-291, ఎడిషన్ 2004) మొత్తానికి అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరుకు మాత్రమే వైభవాన్ని కల్పించాడు. ఆ పేరును మాత్రమే వైభవంతముగా కొనసాగిస్తున్నాడు.

మరల ఈ అంశాన్ని గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. “ ప్రవక్తలపై వచ్చే కష్టాలలో కూడ అల్లాహ్ తాలా యొక్క వేలాది ఆంతర్యములు దాగి ఉంటాయి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై చాలా రకాల కష్టాలు వచ్చాయి. ఒక కథనము ప్రకారం ఉహద్ యుద్ధంలో హుజూర్ (స)కు 70 వరకు గాయాలైనాయి. ముసల్మానుల బాహ్య పరిస్థితులు దుర్లభముగా ఉండడాన్ని చూసి అన్యారాధులు ఆనందించారు. ఈ క్రమంలనే ఒక అన్యారాధుడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ప్రముఖ అనుచరులు అమరులైనారని భావించి “ మీలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉన్నారా?” అని అరుస్తూ ప్రశ్నించాడు. అందుకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం “మౌనంగా ఉండండి, ఎలాంటి సమాధానం ఇవ్వకండి” అని సూచించారు. అట్టి స్థబ్ధత వలన ఆ అన్యారాధుడు బహుశ మరణించి ఉండవచ్చును, అందుకే ఎలాంటి సమాధానం రావడం లేదు అని ఆనందించసాగాడు. ఆ తరువాత అతడు హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి ప్రశ్నించాడు. అప్పుడు కూడ ముసల్మానుల నుండి ఎలాంటి సమాధానం రాలేదు. ఆ తరువాత అతడు హజ్రత్ ఉమర్ రజిను గూర్చి ప్రశ్నించాడు. అందుకు ఉమర్ రజి ఆగ్రహాన్ని అదుపుచేసుకోలేక “ఓ దుష్టుడా! ఏమి మాట్లాడుతున్నావో నీకు తెలుసా?. అందరు ప్రాణాలతోనే ఉన్నారు.” అని సమాధానం ఇచ్చారు. ఇలాంటి ఇబ్బందులను చూడడం కూడ అవసరమే. కాని వాటి ఫలితము మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా “ ఇకపై అన్యారాధులు మనపై దాడి చేయరు” అన్నట్లుగానే ఉంటుంది. ” బహుశా ఇలా ఖందఖ్ యుద్ధం తరువాత చెప్పి ఉండవచ్చును. ఉహద్ తరువాత ఖందఖ్ యుద్ధం జరిగింది. ఇది మల్ఫూజాత్‌కు చెందిన ఆధారం కావున బహుశా వ్రాసేవారు పొరబడి ఉండవచ్చును. ఖందఖ్ యుద్ధం తరువాతనే హుజూర్ (స) ఇకపై అన్యారాధులు మనపై దాడి చేయుటకు సహసించరు అని తెలిపారు. “ ఇక నుండి మనమే అన్యారాధులపై దాడులు చేయుదుము. మక్కా నుండి బయలుదేరుతున్న సమయంలో కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోన్నారో చూడండి!.” **(మల్ఫూజాత్ సంపుటి 9, పేజి 266-267, ఎడిషన్ 2022)** కాని నేడు అల్లాహ్ తాలా పరిస్థితులను మార్చినాడు.

హజ్రత్ హంజలా రజి గారి వీరమరణంను గూర్చిన ప్రస్తావన కూడ గలదు. ఈ యుద్ధంలోనే ఒక అనుచరుడి విరోచిత పోరాటం, ధైర్యశాలి మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి అభిమానంలో తమ ప్రాణాలను కూడ అర్పించిన ఘటనకు చెందిన ప్రస్తావన ఇలా గలదు. ఈ అనుచరుడిని గూర్చి వారి శ్రీమతి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధానికి బయలుదేరిన విషయం నా భర్తకు తెలియగానే, నా భర్త స్నానం చేయడం తప్పనిసరి అయినప్పటికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

బయలుదేరినారనే వార్త వినగానే స్నానం చేయడం కూడ తప్పని సరి అనే విషయాన్ని మర్చిపోయి ఖడ్గాన్ని చెతపట్టుకొని ఇంటి నుండి యుద్ధానికి బయలుదేరినాడు.యుద్ధ క్రమంలో అతడు ఒకసారి అన్యారాధుల నాయకుడైన అబూసుఫ్యాన్‌కు ఎదురు పడ్డాడు. అబూసుఫ్యాన్ గుర్రంపై ఉన్నాడు. హజ్రత్ హంజలా రజి అతని గుర్రంపై దాడి చేసి దానిని గాయపర్చినాడు. అందువలన ఆ గుర్రం అబూసుఫ్యాన్‌ను క్రింద పడవేసింది. అబూసుఫ్యాన్ క్రిందపడడంతోనే అరువడం ప్రారంభించాడు. ఆ సమయంలో హజ్రత్ హంజలా రజినే ఖడ్గాన్ని పైకి ఎత్తి అబూసుఫ్యాన్ తలను నరకడానికి ప్రయత్నించాడు. కాని అప్పడే షద్దాద్ బిన్ ఔస్ చూపు వారిపై పడింది. మరొక కథనము మేరకు అతని అసలైన పేరు షద్దాద్ బిన్ అస్వద్ అని గలదు. మొత్తానికి షద్దాద్ హజ్రత్ హంజలా రజి అబూసుఫ్యాన్‌పై ఖడ్గంతో దాడి చేయడాన్ని చూసి వెంటనే అతడు హజ్రత్ హంజలాపై ఖడ్గంతోదాడి చేసి వారి రజిని హతమార్చినాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హంజలా రజి మరణంను గూర్చి ఇలా అన్నారు. మీ మిత్రుడిని అనగా హజ్రత్ హంజలాను దేవదూతలు స్నానం చేయిస్తున్నారు. మరొక కథనము ప్రకారం “ దేవదూతలు భూమి మరియు ఆకాశం మధ్యలో వెండిపాత్రలలోని స్వచ్ఛమైన నీటితో హంజలాకు స్నానం చేయిస్తుండడాన్ని నేను చూస్తున్నాను” అని తెలిపారు.

హజ్రత్ హంజలా భార్యపేరు జమీలా. ఈమే దాంబికుల నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ యొక్క కుమార్తే. మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ గారి సోదరి. హజ్రత్ జమీలా రజి ఇలా తెలిపారు. వారు అనగా హజ్రత్ హంజలా శృంగార కలయిక తరువాత స్నానం చేయకుండానే యుద్ధ మైదానానికి వెళ్ళారు. అనగా వారు స్నానం చేయవలసి ఉండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జమీలా రజి మాటలను విన్న తరువాత “ అందుకే దేవదూతలు అతనికి స్నానం చేయిస్తున్నారు ” అని అన్నారు. హజ్రత్ హంజలా రజి గారి వివాహం హజ్రత్ జమీలా రజితో జరిగిన మొదటి రాత్రి తరువాతనే ఉహద్ యుద్ధం జరిగింది.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ జమీలా రజిను ఇలా తెలిపారు. శత్రువులను ఎదురించడం కోసం బయలుదేరాలనే ప్రకటనను వినగానే హంజలా స్నానం చేయకుండానే వెంటనే యుద్ధ మైదానంనకు పరుగెత్తాడు. ఆ రోజు రాత్రియే హజ్రత్ జమీలా రజి ఒక కలను చూసింది. ఒక్కసారిగా ఆకాశంలో ఒక ద్వారము తెరుచుకున్నది. ఆమే భర్త హజ్రత్ హంజలా రజి ఆ ద్వారం నుండి లోనికి ప్రవేశించారు. ఆ తరువాత వెంటనే ఆ ద్వారము మూసుకున్నది. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ జమీలా రజి తన తొలిరాత్రి గడిచినట్లుగా తమ కుటుంబానికి చెందిన నలుగురు మహిళలను సాక్షులుగా నిలిపింది. ఆమే తన గర్భంను గూర్చి ప్రజలకు ఎలాంటి అనుమానాలు కలుగకూడదని ఇలా చేసింది. ప్రజలు అనుమానిస్తుంటారు, అవమానిస్తుంటారు. కథలు అల్లుతుంటారు. నేడు కూడ ఇలాంటి ప్రజలు ఉన్నారు. ఇతరులపై ఆరోపణలు చేస్తుంటారు. మొత్తానికి హజ్రత్ జమీలా రజి స్వయముగా అలాంటి అపవాదులను దూరం చేయడం కోసం ముందుగానే సాక్షులను నిలిపింది. హజ్రత్ జమీలా రజి స్వయముగా ఇలా తెలిపారు. నేను ఇలా ఎందుకు చేశాననగా, నేను చూసిన కలలో ఆకాశంలో ఒక ద్వారము తెరుచుకున్నది. ఆ ద్వారంలోకి వారు ప్రవేశించారు. ఆ తరువాత ఆ ద్వారము మూసుకున్నది. కావున నేను ఆ కలకు హజ్రత్ హంజలా రజి సమయం దగ్గరి పడిందని అర్థం చేసుకున్నాను. నేను వారి ద్వారనే ఆ రాత్రియే గర్భం దాల్చాను. ఆ గర్భం ద్వారనే అబ్దుల్లాహ్ బిన్ హంజలా జన్మించాడు. ఖురైష్‌లు హజ్రత్ హంజలాను హతమార్చిన తరువాత వారి మృతదేహాన్ని అవమానించలేదు. అనగా చెవులు, ముక్కును కోసివేయలేదు. ఎందుకనగా వారి తండ్రి జోతిష్యశాస్త్రజ్ఞుడు అయినా అబూ ఆమిర్ ఖురైష్‌ల పక్షంలోనే ఉన్నాడు. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 327-328, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్)**

హజ్రత్ సఅద్ బిన్ అబీ రబిఅ రజి అమరుడైన ఘటన కూడ గలదు. హజ్రత్ సఅద్ బిన్ రబీఅ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో అమరులైనారు. ఉహద్ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం “ సఅద్ బిన్ అబి రబీఅ రజిను గూర్చిన సమాచారం నా వద్దకు ఎవరు తీసుకవస్తారు?” అని అడిగారు. ఒక వ్యక్తి నేను తీసుకవస్తాను అని సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలోనే ఆ వ్యక్తి మృతదేహాల మధ్యలోకి వెళ్ళి అన్వేషించసాగాడు. హజ్రత్ సఅద్ రజి ఆ వ్యక్తిని చూసి నీ పరిస్థితి ఏమిటి? అని అడిగాడు. అందుకు ఆ వ్యక్తి నన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ కోసం పంపించారు. తద్వార నేను నీ గురించి హుజూర్ (స) సమాచారంను అందించెదను. అప్పుడు హజ్రత్ సఅద్ రజి ఇలా అన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో నా సలాంలు తెల్పండి. ఆపై “నాకు ఖడ్గిలతో 12 గాయాలు అయినాయి, నాతో పోరాడినవారు నరకానికి చేరుకున్నారు. అనగా నాతో ఎవరు పోరాడిన నేను వారిని హతమార్చినాను” అని తెలియజేయండి. అదే విధముగా నా జాతి ప్రజలకు కూడ ఈ సందేశాన్ని అందించుము. మీలో ఏ ఒక్కరు ప్రాణాలతో ఉన్న స్థితిలో ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనచో అల్లాహ్ సన్నిధిలో మీ ఏ కారణం కూడ స్వీకరించబడదు.

మరల ఇలా పేర్కొనడం జరిగింది. వారి రజి వద్దకు వెళ్ళిన అనుచరుడి పేరు హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజియల్లాహ్ తాలా అన్హ్‌గా పేర్కొనడం జరిగింది. హజ్రత్ సఅద్ రజి హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో ఇలా అన్నారు. మా తెగ ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేయుము. సఅద్ బిన్ రబీఅ ఇలా అన్నాడు. అల్లాహ్‌కు భయపడండి. మరొక కథనములో ఈ విధముగా గలదు.

ఉక్బా ప్రాంతంలో రాత్రి సమయంలో మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానాలను గుర్తుంచుకోండి. దేవుని ప్రమాణం! ఒకవేళ అవిశ్వాసులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొన్నచో మరియు మీలో ఏ ఒక్కరి కన్ను అయినా కొట్టుకుంటున్నచోఅనగా మీలో ఒక్కరు కూడ ప్రాణాలతో ఉన్నచో అల్లాహ్ సన్నిధిలో మీ ఏ సాకు కూడ స్వీకరించబడదు.

అనగా మీరు మీ ప్రాణాలను అల్లాహ్ ప్రవక్త మరియు అల్లాహ్ ధర్మము కోసం అర్పించవలెను. ఇది అనుచరుల విశ్వాస ఉద్వేగం. మృతి చెందుతున్న సమయంలో కూడ మనమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడవలెను అనే చింతన ఉండేది. హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజిఇలా తెలిపారు. నేను ఇంకా అక్కడే ఉన్నాను. అనగా హజ్రత్ సఅద్ రజి వద్దనే ఉన్నాను. ఆ సమయంలోనే హజ్రత్ సఅద్ బిన్ రబీఅ రజి మృతి చెందారు. ఆ సమయంలో వారు గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తిరిగి వచ్చాను. హుజూర్ (స) మా మధ్య జరిగిన సంభాషణలను వినిపించాను. వారి పరిస్థితి ఇది. వారు ఈ స్థితిలో అమరులైనారు అని తెలిపాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అల్లాహ్ అతనిని కరుణించుగాక! అతడు జీవించి ఉన్నప్పుడు మరియు మరణిస్తున్న సమయంలో కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) యోగక్షేమాలను గూర్చియే చింతించారు.

హజ్రత్ సఅద్ బిన్ రబీఅ రజి మరియు హజ్రత్ ఖారిజ బిన్ జైద్ రజిలను ఒకే గుంతలో సమాధి చేశారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 396, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్)(అల్‌ఇస్తియాబ్, సంపుటి 2, పేజి 590-591, దారుల్ జీల్ బైరూత్) (ఉసదుల్ ఘాబా, సంపుటి 2, పేజి 433, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్)

హజ్రత్ సఅద్ రజి అమరులైన సంఘటనను ప్రస్తావించుతూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఈ విధముగా వ్రాసారు. “ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ మైదానంలోకి చేరుకున్నారు. అమరుల మృతదేహాలను గుర్తించడం ప్రారంభించారు. ముసల్మానుల కన్నుల ముందు ఆ సమయంలో ఉన్న దృశ్యంను చూసినచో అనగా అప్పటికి యుద్ధం ముగిసింది. కన్నుల వెంట రక్తం కారుచున్నట్లుగా ఉండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా గాయపడ్డారు. అయినా కూడ హుజూర్ (స) మైదానంలోకి చేరుకున్నారు. అమరుల మృతదేహాలను వెదకడం ప్రారంభించారు. మరల ఇలా తెలిపారు. 70 మంది ముసల్మానులు యుద్ధ మైదానంలో మట్టిలో రక్తపు మడుగులో పడిపోయి ఉన్నారు. అరబ్‌లో ఉన్నటు వంటి పాశవికమైన దురాచారం విచ్చలవిడిగా ఆచరించబడి ఉన్నది. ” వారి అవయవాలు కోసివేయబడ్డాయి. వారి రూపురేఖలు చెడగొట్టబడ్డాయి. “ ఆ మృతులలో ముహాజిర్లు కేవలం 6గురు మాత్రమే ఉన్నారు. మిగిలిన వారందరు అన్సార్‌లు. ఖురైష్‌లకు చెందిన 23 మంది మృత్యువాత పడ్డారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పిన్నాన్న హజ్రత్ హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి మృతదేహం వద్దకు చేరుకొని చూడగా హుజూర్ (స) కు స్పృహ కోల్పోయే పరిస్థితి ఎదురైనది. ఎందుకనగా దుష్టురాలైన హిందా అబూసుఫ్యాన్ భార్య వారి రజి మృతదేహాన్ని చాలా భయంకరముగా అవమానపర్చింది. కొంత సమయం వరకు హుజూర్ (స) మౌనంగానే ఉండిపోయారు. కాని హుజూర్ (స) ముఖములో ఆవేశం మరియు కోపం స్పష్టముగా కనిపించసాగాయి. ఈ క్రమంలో ఒక క్షణం పాటు ఎప్పటి వరకైతే మక్కాకు చెందిన ఆ దుర్మార్గుల పట్ల కూడ ఇలాంటి వ్యవహారమును కొనసాగించమో అప్పటి వరకు వారికి బుద్ధి రాదు అనే ఆలోచనలు కూడ వచ్చాయి. ” అప్పటి వరకు వారికి బుద్ధిరాదు. “ కాని హుజూర్ (స) ఆ

ఆలోచనలను వదిలివేశారు. సహనాన్ని పాటించారు.ఆ తరువాత నుండి హుజూర్ (స) మస్లకు చెందిన దూరాచరామును " రూపురేఖలను మార్చునట్టి, అవయవాలను కోసివేయునట్టి ఆచారంను " ఇస్లాంలో ఆచరించకూడదని శాశ్వతముగా రద్దు చేశారు. ఆపై ఇలా అన్నారు. శత్రువు ఏమి చేసిన కూడ మీరు ఇలాంటి పాశవిక విధానాన్ని ఏ మాత్రం ఆచరించకూడదు. పుణ్య మరియు ఉపకార దృక్పథంతో వ్యవహరించుము. " మరల ఇలా తెలిపారు. "......ఖురైష్‌లు ఇతర అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌ల మృతదేహాలతో కూడ ఇంచుమించు ఇలా పాశవికంగానే వ్యవహరించారు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారి మృతదేహాన్ని కూడ చాలా ఘోరముగా అవమానపర్చినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక మృతదేహం నుండి మరొక మృతదేహం వద్దకు వెళ్ళుచున్న తరుణంలో హుజూర్ (స) ముఖములో దు:ఖం మరియు బాధతో నిండిన కదలికలు స్పష్టముగా కనిపించేవి. "**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 500)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఆయా అమరులు మరియు వారి త్యాగాలను గూర్చి ప్రస్తావించుతూ అన్సార్‌ల నాయకులలో ఒకరైన సఅద్ బిన్ రబీఅ అన్సారి రజిను గూర్చి మరియు వారికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి అభిమానంను గూర్చి ఇలా తెలియపర్చినారు. " ఉహద్ యుద్ధంలో ఒక సంఘటన జరిగింది. యుద్ధం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో " వెళ్ళి గాయపడిన వారిని చూసిరమ్ము" అని అన్నారు. వారు రజి ఒక్కొరిని చూస్తూ హజ్రత్ సఅద్ బిన్ రబీఅ రజి వద్దకు చేరుకోగా, వారు తీవ్రగాయాలపాలై చివరి క్షణాలలో ఉన్నారు. హజ్రత్ ఉబై రజి హజ్రత్ సఅద్ రజితో ఒకవేళ మీరు మీ కుటుంబసభ్యులకు గాని, బంధువు మిత్రులకు గాని ఏదైన సందేశాన్ని ఇవ్వాలనుకున్నచో నాకు చెప్పండి నేను వారికి చేరవేస్తాను అని అన్నారు. అందుకు హజ్రత్ సఅద్ రజి చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నారు. ముసల్మానులలో ఎవరైన ఇటు వైపు వచ్చినచో నేను నా సందేశాన్ని అందించాలనే ఎదురు చూస్తున్నాను. నా సందేశాన్ని తప్పకుండా చేరవేస్తానని నీవు నా చేతిలో చేయి వేసి నాతో వాగ్దానం చేయుము. " అట్టి పరిస్థితులలో కూడ వారికి అంతటి స్పృహ ఉన్నది. అందుకే నా చేతిలో చేయి వేయుము అని అడిగారు. ఖచ్చితమైన వాగ్దానం కొరకు ఇదికూడ ఒక విధానం. నా సందేశాన్ని తప్పకుండా చేరవేయాలనే ఒక తపన. " ఆ తరువాత వారు ఇచ్చిన సందేశం ఇలా గలదు. నా ముస్లిం సోదరులకు నా సలాంలు తెలుపుము. నా బంధువు మిత్రులు మరియు తెగవారికి ఈ సందేశాన్ని అందించుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మన మధ్యలో అల్లాహ్ తాలా తరుపున ఒక గొప్ప న్యాసముగా ఉన్నారు. మేము మా ప్రాణాలను అడ్డువేసి ఈ గొప్ప న్యాసమును కాపాడుతూ వచ్చాము. ఇక మేము వెళ్ళుచున్నాము. ఈ న్యాసపు రక్షణ బాధ్యతలు ఇక మీకు అప్పగిస్తున్నాము. ఈ క్రమంలో మీరు ఆ న్యాసపు రక్షణలో ఎలాంటి బలహీనతలు చూపకూడదు."

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " చూడండి! అలాంటి సమయంలో మానవుడు తాను ఇక చనిపోతున్నాను అని తెలుసుకున్నప్పుడు అతనికి ఎన్నో ఆలోచనలు వస్తుంటాయి. తన భార్య పరిస్థితి ఏమిటి? అని అతడు ఆలోచిస్తాడు. తన పిల్లల ఆలన పాలన ఎవరు చూస్తారు? అని ఆలోచిస్తాడు. కాని ఈ అనుచరుడు మాత్రం అలాంటి ఏ సందేశాన్ని ఇవ్వలేదు. కేవలం మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుతూ ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోతున్నాము. మీరు కూడ ఈ మార్గం ద్వారనే మా వెనకాల వస్తారు. వారిలో ఇలాంటి పటిష్టమైన విశ్వాసమే ఉన్నది. అందుకే వారు ప్రపంచాన్ని తలక్రిందులుగా మార్చివేశారు. ఈరాన్ మరియు ఈజిప్ట్ సామ్రాజ్యాలనే తలకింద్రులు చేశారు. వీరు ఎక్కడి నుండి వచ్చారు అని ఈజిప్ట్‌కు చెందిన చక్రవర్తి ఖైసర్ ఆశ్చర్యపోయారు. ఈరాన్‌కు చెందిన చక్రవర్తి కిస్రా తన సైన్యాధిపతికి ఒకవేళ మీరు ఆ అరబ్బులను ఓడించలేక పోతున్నచో వెనుకకు తిరిగి వచ్చి ఇంట్లో కూర్చొని గాజులు వేసుకో అని లేఖ వ్రాసాడు. " అనగా మహిళల వలే ఇంట్లో కూర్చొండి. యుద్ధం చేయడానికి ఎందుకు వెళ్ళు

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

తున్నారు?. అతడు అనగా చక్రవర్తి తన సైన్యాధ్యక్షుడితో ఇలా కూడ అన్నాడు. గింజలు తిని బ్రతికే ప్రజలు వారు. వారిని కూడ మీరు ఓడించడం లేదా?." వాళ్ళు అతి సాధారణ అహారమును తీసుకునేవారు. " కాని సైన్యాధ్యక్షుడు మాత్రం వీళ్ళు ఎలాంటి మానవులో మాకు అర్థం కావడం లేదు. " సైన్యాధ్యక్షుడు అసలు వీళ్ళు మనషులేకారు అని వ్రాసాడు. " వీరు ఒక పెద్ద విపత్తుగా కనిపిస్తున్నారు. వీరు ఖడ్గాలు మరియు భర్చీల పైనుండి దూకుతూ వస్తున్నారు అని వ్రాసాడు.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పేజి 338, ప్రచురణ 2004)**

ఇదే సంఘటనను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక కోణంలో ఈ విధముగా ప్రస్తావించారు. " ఉహద్ యుద్ధం ముగిసిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరుడిని గాయపడిన అనుచరులను చూసి రమ్మని పంపించారు. ఆ అనుచరుడు ఒక అన్సారి అనుచరుడిని చూశాడు. ఆ అనుచరుడు భయంకరమైన స్థితిలో ఉన్నాడు. ఆ అనుచరుడు అతని వద్దకు వెళ్ళి సోదరుడా! ఏదేని విషయం చెప్పదలచినచో నాకు చెప్పుము. ఆ విషయాన్ని నేను మీ బంధువు మిత్రుల వరకు చేరవేస్తాను. అందుకు ఆ గాయపడిన అనుచరుడు మదీనాకు చెందిన వ్యక్తి ఎవరైన వస్తారా? అనే నేను ఎదురు చూస్తున్నాను. వారి ద్వారా నేను నా బంధువు మిత్రులకు ఒక సందేశాన్ని అందించాలని చూస్తున్నాను. ఇంతలోనే నీవు వచ్చి చాలా మంచి పని చేశావు. దగ్గరికి రమ్ము, నీ చేతిని నా చేతిలో వేసి నా సందేశాన్ని తప్పకుండా నా బంధువుల వరకు చేరవేస్తానని మాట ఇవ్వుము అని అన్నారు. అందుకు ఆ అనుచరుడు తమ చేతిని ఆ అనుచరుడి చేతిలో వేసి నీ సందేశాన్ని తప్పకుండా నీ బంధువు మిత్రుల వరకు చేరవేస్తాను అని మాట ఇచ్చాడు. అప్పుడు ఆ గాయపడిన అనుచరుడు ఇలా సందేశాన్ని ఇచ్చారు. నా బంధువులకు, నా స్నేహితులకు మరియు సోదరులకు నా తరుపున ఇలా చెప్పుము. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మన జాతిలోనే అత్యంత విలువైన ఖజాన. వీరు మన వద్ద ఉన్నటు వంటి మన జాతి న్యాసం. మీ మనస్సులో కూడ ఈ విలువైన ఖజాన పట్ల సరైన విలువ, గౌరవం ఉన్నదని నేను భావిస్తున్నాను. అయినా కూడ నేను నా బాధ్యతగా భావించి మీకు ఈ విషయాన్ని తెల్పుచున్నాను. మేము ప్రాణాలతో ఉన్నంత కాలం ఈ న్యాసంలో ఎలాంటి అన్యాయం జరుగనివ్వలేదు. ఆ న్యాసాన్ని కాపడదానికి మా పూర్తి శక్తి సామర్థ్యములను ఖర్చు చేశాము. ఇప్పుడు మేము మరణిస్తున్నాము. మా తరువాత ఈ న్యాసమును మీ వద్ద విడిచి వెళ్ళుచున్నాము. కావున నేను నా కుమారులు, సోదరులు మరియు వారి వారసుల పట్ల పెంచుకున్న విశ్వాసమేమనగా వారు తమ ప్రాణాల కంటే ఎక్కువగా ఈ పవిత్రమైన న్యాసమును రక్షించుటకు ముందుకు వచ్చేదరు. ఇందులో ఎలాంటి అలసత్వం వహించరు అని నేను ఆశిస్తున్నాను. "

**(తఫ్సీరే కబీర్, సంపుటి 10, పేజి 185, ప్రచురణ 2004)**

మరొక చోట హుజూర్ రజి గారు ఈ ఘటనను ఈ విధముగా తెలిపారు. " ఒక అన్సారి నాయకుడు తీవ్రగాయాలతో పడిపోయి ఉన్నాడు. వారి పరిస్థితి కొన్ని క్షణాలలోనే మృతి చెందునట్లుగా ఉన్నది. ఒక అనుచరుడు రజి గాయపడిన వారిని చూస్తూ చూస్తూ వారి వద్దకు చేరుకున్నారు. వారి వద్ద కూర్చున్నారు. వారి పరిస్థితిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆపై ఇలా అన్నారు. నీ భార్య పిల్లలకు మరియు బంధువు మిత్రులకు ఏదైన సందేశాన్ని ఇవ్వాలనుకున్నచో ఇవ్వండి. అందుకు వారు కూడ "అవును నేను కూడ ఇందుకోసమే ఎదురు చూస్తున్నాను. ముసల్మానులలో ఎవరైన ఇటువైపు వచ్చినచో వారి ద్వారా సందేశాన్ని పంపించాలను కుంటున్నాను" అని అన్నారు. హుజూర్ రజి ఇలా తెలిపారు. " మరణం సంభవిస్తున్న సమయంలో ఇంట్లో పరిస్థితులు ఎలా ఉంటాయో అందరికి తెలుసు. " మానవుడు మరణానికి దగ్గరవుతున్నప్పుడు ఆ ఇంట్లో తీవ్రమైన పరిస్థితులు నెలకొంటాయి. " మరణించే వ్యక్తి ఆశించేదేమనగా ఇంకా కొన్ని క్షణాలు లభించినచో బాగుండును. నేను నా భార్య పిల్లల మరియు సోదర సోదరీమణులతో మాట్లాడుతాను, వారి విషయంలో వీలు వ్రాస్తాను అని ఆలోచిస్తుంటాడు. కాని ఆ అనుచరుడు మాత్రం తన భార్య పిల్లల వద్ద లేరు. ఇంట్లో పడుకొని లేరు. ఏదేని ఆసుపత్రిలో మొత్తటి

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

పరుపుపై పడుకోని లేరు. నిజానికి రాళ్ళతో కూడిన నేలపై పడిఉన్నారు. అయినా కూడ అలాంటి పరిస్థితులలో కూడ వారు నా భార్యకు నా సలాంలు తెల్పండి, నా పిల్లలను బాగా పెంచి పోషించండి. లేదా నా ఆస్తిని ఈ విధముగా పంపకాలు చేయండి. లేదా ఫలాన ఫలాన ప్రాంతాలలో నా ఆస్తులున్నాయి వాటిని తీసుకరండి" (నాయకుడు కాదా) "వాటి అన్నింటిని వదిలి వేసి ఇలా అన్నారు. నా పిల్లలకు మరియు నా సోదరులకు నా ఈ సందేశాన్ని అందించండి!. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ వద్ద దేవుని అత్యంత విలువైన న్యాసంగా ఉన్నారు. నాలో ప్రాణం ఉన్నంత వరకు నేను నా ప్రాణాన్ని అడ్డువేసి ఆ విలువైన న్యాసాన్ని కాపాడినాను. ఇప్పుడు నేను నా ప్రియమైన బంధుమిత్రులు మరియు సోదరులకు నేను చెప్పునట్టి చివరి వీలునామ ఏమిటనగా, మీరు కూడ మీ ప్రాణాలను త్యాగం చేస్తూ ఈ విలువైన న్యాసాన్ని కాపాడండి. ఈ సందేశాన్ని ఇచ్చిన తరువాత వారు రజి తుది శ్వాసను విడిచారు. " **(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 23, పేజి 45-46, జుమా ప్రసంగం 30 జనవరి 1942)**

ప్రవక్త పట్ల అభిమానంను వ్యక్త పరిచే ఇలాంటి గొప్పగొప్ప వారు కూడ ఉన్నారు. వారిని చూసినచో మానవుడు ఆశ్చర్యపోతాడు. అల్లాహ్ తాలా మనలో కూడ ఇలాంటి అభిమాన స్ఫూర్తిని కల్గించుగాకా!. మనలో ఇలాంటి ఆలోచనలు కల్గినప్పుడే మనకు అల్లాహ్ తాలాతో ఉన్న అనుబంధాలలో ఇంకా అభివృద్ధిని సాధించగలము. మనలోఉన్నటు వంటి లోపాలను కూడ దూరం చేసుకోవడానికి కూడ ప్రయత్నిస్తుంటాము. తద్వారా తమ ప్రార్థనలలో, తమ గుణగణాలలో, తమ అలవాట్లలో సరైన ఇస్లామీయ విధానంలను అలవర్చుకోగలము. అల్లాహ్ తాలా ఇందుకు మనకు భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్.

ఇప్పుడు నేను కొంత మంది మృతుల పరోక్ష జనాజ నమాజ్‌లను చదివిస్తాను.

మొదటి ప్రస్తావన యెమెన్‌కు చెందిన గౌరవనీయమైన డాక్టర్ మన్సూర్ షబూతి గారిది. మన్సూర్ షాబూతి అహ్మదీ అయిన కారణంగా యెమెన్‌లో ఖైదు చేయబడ్డాడు. అతను 26 జనవరి 2024 63 సంవత్సరాల వయస్సులో జైలులో ఉండగా మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అతను జైలులో ఉండగానే మరణించాడు మరియు అతను అహ్మదీ అయిన కారణంగా జైలు శిక్ష విధించబడింది - అంతేకాకుండా అతనికి సరైన వైద్యం కూడా అందించలేదు. మరియు బహుశా అతనితో అసభ్యంగా కూడ ప్రవర్తించారు. ఏది ఏమైనప్పటికీ, ఖచ్చితమైన వివరాలు చాలా తక్కువగా అందినాయి. అతను జైలులో ఉండగానే మరణించాడు కావున అతను అమరుడిగా పరిగణించబడుతారు. అందువల్ల అతను యెమెన్ యొక్క మొదటి అహ్మదీ అమరవీరుడు.

మృతుడికి వృద్ధ తల్లి, భార్య, ఇద్దరు కుమారులు ఐమన్, బిలాల్ ఉన్నారు. మృతుడి సోదరుడు నాసిర్ షాబూతి లండన్‌లో నివాసం ఉంటున్నాడు. ఫిబ్రవరి 1న అతని మృతదేహాన్ని కొడుకుకు అప్పగించినట్లు అతని సోదరుడు చెప్పాడు. అయినప్పటికీ, దాదాపు అందరూ అహ్మదీయులు ఖైదు చేయబడినందున, అహ్మదీయేతరులు అతని అంత్యక్రియల ప్రార్థన చేసి అతనిని ఖననం చేశారు.

వారి తాత అబ్దుల్లా ముహమ్మద్ ఉత్మాన్ షాబూతి యెమెన్‌లో మొదటి అహ్మదీ అని మరియు డాక్టర్ మన్సూర్ షాబూతి తండ్రి మహమూద్ అబ్దుల్లా షాబూతి షాహిద్ డిగ్రీని పొందిన యెమెన్ యొక్క మొదటి మిషనరీ అని నసీర్ షాబూతి చెప్పారు. మృతుడి తల్లి షారుక్ నస్రీన్ సాహిబా, ఆమె రబ్వాకు చెందిన సయ్యద్ బషీర్ అహ్మద్ షా మరియు ఫరూఖ్ ఖానుమ్ గార్ల కుమార్తె. ఫరూఖ్ ఖానుమ్ జునూద్ కుటుంబానికి చెందినవారు మరియు ఆమె తన తల్లి హలీమా బాను మరియు ఆమె సోదరుడు సయ్యద్ హజ్జీ జునూదుల్లాతో కలిసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంను పాటించు భాగ్యము కల్గింది. అనగా ఇమాం మహ్దీ అవతరించినప్పుడు అతని బైఅత్ చేయండి. ఇందుకై ఒకవేళ మంచు గుట్టలను పాకూతు వెళ్ళవలసి వచ్చినను వెళ్ళండి. కావున వీరు కష్గర్ నుండి మంచు కొండలు దాటుతూ ఖాదియాన్ చేరుకొని బైఅత్ చేశారు. మన్సూర్ షాబూతి సాహిబ్ తల్లి ఆ కుటుంబంలోని సభ్యురాలు మరియు వారి అమ్మమ్మ బాల్యంలో మంచు మీదుగా నడిచేవారిలో ఉన్నారు.

అతని కుమారుడు, బిలాల్ షబూతి, అతని బలిదానం సంఘటన గురించి వ్రాశారు "భద్రతా దళాలు మా ఇంట్లోకి చొరబడ్డాయి. వాళ్ళు మా తండ్రిని నెట్టి, అతని ఛాతీకి తుపాకీ గురిపెట్టి, నన్ను, నాన్నని తీసుకువెళ్ళబోతున్నారు. అప్పుడు మా తండ్రి గారు మీరు కోరుకుంటే నన్ను చంపవచ్చును, కాని నా కొడుకును విడిచిపెట్టమని అభ్యర్థించారు. అహ్మదీయేతరులు వారి జనాజ నమాజ్ చదివించినప్పుడు 16 సంవత్సరాల వయస్సు అతని కుమారుడు ఒక్కడే జనాజలో పాల్గొన్నాడు. ఇతర అహ్మదీ పురుషులు ఎవరు లేకుండెను. ఏది ఏమైనా, "వారు మా తండ్రి నుండి డబ్బు దొంగిలించారు మరియు విదేశాల నుండి డబ్బు అందుకున్నారని ఆరోపించారు. అయితే, మా తండ్రి గారు నాకు విదేశాల నుండి ఎవరు డబ్బు పంపించడం లేదు. ఇది నా స్వీయ సంపాదన అని వారికి చెప్పాడు.


నవూజుబిల్లాహ్ మనం పాశ్చాత్య దేశీయుల నుండి డబ్బును పొంది వారి ఇస్లాంకు వ్యతిరేకంగా మనము ఎజెండాను కొనసాగిస్తున్నట్లు అన్ని ప్రాంతాలకు చెందిన అహ్మదీయేత ఉలమాలు, ధార్మిక పండితులు అహ్మదీయేతరులలో అహ్మదీయులకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. వాస్తవానికి, ప్రతి అహ్మదీ వ్యక్తిగతంగా ఆర్థిక త్యాగాలు చేయడం ద్వారా మరియు మానవాళికి సేవ చేయడం ద్వారా ఇస్లాం సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, మృతుడి కుమారుడు చాలా వివరణాత్మకంగా లేఖను వ్రాసాడు.

అతని భార్య నాకు వ్రాసిన దానిని నేను ఇప్పుడు చదువుతాను. ఆమె చెప్పింది, "అతన్ని జైలులో పెట్టిన వారు నా భర్తను ఎక్కడ బంధించారో నాకు చూపించారు. నా భర్త తన విధిగా మరియు స్వచ్ఛంద ప్రార్థనలలో నవాఫిల్ తరచుగా ఏడుస్తాడని వారు నాకు తెలియజేసారు. మరల ఇలా తెలిపింది. యెమెన్‌లో మిలీషియా దళాన్ని సిద్ధం చేయడానికి డాక్టర్ సాహిబ్ బ్రిటన్ నుండి డబ్బును స్వీకరిస్తాడని కొంతమంది అహ్మదీయేతరులు అందజేసిన ఫిర్యాధు వలన డాక్టర్ సాహిబ్‌ని జైలులో పెట్టారని ఆమె పేర్కొంది. ఇది పూర్తిగా నిరాధారమైన ఆరోపణ. అయితే, విచారణలో ఇది పూర్తిగా అవాస్తవమని వారు గుర్తించారు. వారు అతనిని విడుదల చేయబోతున్నారు కానీ అతను ఉన్న పరిస్థితి యొక్క ఒత్తిడి కారణంగా అతని ఆరోగ్యం క్షీణించింది. మొత్తానికి ఇదీ మృతుడి భార్యతో మాట్లాడిన వారి మాట. హైకమాండ్‌లోని అధికారి తమ స్వంత నిర్ణయాలు తీసుకునే సబార్డినేట్ అధికారుల కంటే భిన్నమైన వైఖరిని కలిగి ఉండే అవకాశం ఉంది మరియు వారి కఠినమైన చిత్రహింసల ఫలితంగా అతని ఆరోగ్యం ప్రభావితమై పోవచ్చును.

ఏది ఏమైనప్పటికీ, అతని సోదరుడు నాసిర్ షాబూతి సాహిబ్ మరణించిన వ్యక్తి గురించి ఇలా వ్రాశాడు "మా సోదరుడు డాక్టర్ మన్సూర్ షాబూటీ చాలా దయ మరియు శ్రద్ధగలవాడు. అతను తన చదువులో చాలా తెలివైనవాడు, దేశంలోని మొదటి పది మంది విద్యార్థులలో ఒకడు మరియు ప్రభుత్వం నుండి అవార్డును అందుకున్నారు. అతను నమాజ్‌లు మరియు తహజ్జుద్ సల్పడంలో చాలా క్రమబద్ధంగా ఉండేవాడు. అతను క్రమం తప్పకుండా ఫజ్ర్ తర్వాత పవిత్ర ఖురాన్ పఠించేవాడు మరియు అతడు చందాలను కూడ క్రమం తప్పకుండా చెల్లించేవాడు. తన స్వంత బంధువుల కంటే ముందు, అతను ఎల్లప్పుడూ ఇతరులకు సహాయం చేసేవాడు. మొదట చికిత్స చేస్తాడు. అతను ఎల్లప్పుడూ రోగులతో ఉల్లాసంగా మాట్లాడేవాడు మరియు బాగా డబ్బు లేని రోగుల నుండి ఎటువంటి ఫీజు తీసుకునేవాడు కాదు.. అతను వారికి మందులు కూడా అందజేసేవాడు. మరియు వారిని ఆసుపత్రిలో చేర్చవలసి వస్తే, అతను వారికి ఆర్థిక సహాయం కూడ చేసేవాడు. పేదవారికి ఆపరేషన్ చేసినప్పుడు, అతను తన స్వంత సంపాదన నుండి తన ఆపరేషన్ ఫీజును మినహాయించుకునేవాడు. అతను ఇంకా ఇలా అంటాడు, "మా పొరుగువారిలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే, వారు చికిత్స కోసం మా సోదరుడి వద్దకు వచ్చేవారు. అతను వేరే ప్రాంతానికి అనగా సనా నగరానికి బదిలి కావడంతో ఇరుగు పొరుగు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

వారు చాలా బాధపడ్డారు. అతను ఎల్లప్పుడూ తన తల్లిదండ్రులను చాలా ప్రేమగా చూసుకునేవాడు. మరియు వారి హజ్ యాత్ర కోసం సహాయం చేసేవాడు.

డాక్టర్ సాహిబ్ తల్లి, షారుఖ్ నస్రిన్ ఇలా అంటోంది, "నేను గర్భిణిగా ఉన్న రోజులలో ఒక కలను చూశాను. జైనాబ్ అనే రబ్వాకు చెందిన ఒక పుణ్యాత్మురాలు నా తల్లిని తన ఒడిలోకి తీసుకొని ఇలా అన్నారు. మసీహ్ మౌవూద్ వస్తున్నారు. అందుకు నేను హుజూర్ (అ) కోసం అటు ఇటు చూశాను. కాని ఎవరు నాకు కనిపించలేదు ఆ తరువాత కన్నులు తెరుచుకున్నాయి. డాక్టర్ సాహిబ్‌కు బాల్యం నుండే ప్రచారం పట్ల మక్కువ ఉండేది. పాఠశాలలో, అతను తన ధార్మిక ఉపాధ్యాయులకు అహ్మదీయత్ సందేశాన్ని బోధించేవాడు మరియు ఉపాధ్యాయులు ఎటువంటి వ్యతిరేకత లేకుండా అతను చెప్పేది వినేవారు.

మృతుడి కుమారులలో ఒకరైన ఐమాన్ షబూతి జర్మనీలో నివసిస్తున్నారు. అతను ఇలా అంటాడు, "నా దివంగత తండ్రి నన్ను ఎప్పుడూ తిట్టలేదు లేదా కొట్టలేదు. నేను 13 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు అతను ఒక్కసారి మాత్రమే నన్ను కొట్టినట్లు నాకు గుర్తుంది. అందుకు కారణం నేను సామూహిక ప్రార్థనలు చేయడానికి నిరాకరించాను, దానిపై అతను నన్ను తేలికగా కొట్టాడు. కానీ ఆ సమయం పక్కన పెడితే, అతను ఎప్పుడూ మరల నన్నుకోట్టలేదు. అతను ఇలా అంటాడు, "కష్ట సమయాల్లో, మా తండ్రి ఎప్పుడూ నన్ను ప్రార్థించమని ఆజ్ఞాపించేవారు, మరియు అతను కూడా అందుకు అనుగుణముగా ప్రార్థనలు చేసేవారు. అతను ప్రార్థనలో ఏడ్వడం నేను చూశాను. అతను ఇలా అంటాడు, "నేను పాఠశాలలో ఉన్నప్పుడు మరియు మేము చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు, అతను మమ్మల్ని ఫజ్ర్ నమాజ్ కోసం మేల్కొల్పేవాడు మరియు మేము సామూహిక ప్రార్థనలు చేసి, ఆపై మేము పవిత్ర ఖురాన్‌ను పఠించేవారము."

మా తండ్రి గారు శస్త్ర చికిత్సలో పిహెచ్‌డి పొందాడు, అందుకోసం అతను జోర్డాన్‌కు వెళ్ళాడు, అక్కడ అతను ఐదు సంవత్సరాలు నివసించాడు. అతను ఇలా అంటాడు, "నేను అతనిని సందర్శించడానికి వెళ్ళాను మరియు శుక్రవారం ప్రార్థనకు ఒక గంట దూరంలో ఉన్న మసీదు లేదా సెంటర్‌కి వెళ్ళాము. అతను ప్రతి శుక్రవారం అక్కడికే వెళ్లేవాడు. అతనికి చదువు పట్ల మక్కువ ఉంది మరియు జమాత్ పుస్తకాలు చాలా చదివేవాడు. అతను ఇలా అంటాడు, "అతను జోర్డాన్ నుండి తిరిగి వచ్చినప్పుడు, అతని బ్యాగ్ చాలా బరువుగా ఉంది మరియు అతను చాలా బహుమతులు తిరిగి తెచ్చాడని నేను అనుకున్నాను (తల్లిదండ్రులు తమ కోసం ఏదైనా తెచ్చారని పిల్లలు ఆశించినట్లు). అయితే, బ్యాగ్‌లో బహుమతులు ఏవీ లేవు బదులుగా, అందులో జమాత్‌కు చెందిన కొన్ని ఇతర పుస్తకాలతో పాటు తఫ్సీర్–ఎ–కబీర్ యొక్క అరబిక్ అనువాదం ఉంది.

మృతుడు తన అహ్మదీయేతర బంధువులు కలవడానికి కూడ వెళ్ళేవారు. అతను ఇలా అంటాడు, "మా తండ్రి గారు నన్ను మరియు నా తల్లిని కూడా తన వెంట తీసుకువెళ్ళేవాడు. అహ్మదీయేతర బంధువులను కలవడం ఎందుకు అని నేను అతనిని అడిగినప్పుడు, ఇలా నచ్చజెప్పారు. "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆజ్ఞాపించారు. మనం దగ్గరి బంధువులతో సంబంధాన్ని కొనసాగించకపోతే, అది సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు అసంతృప్తిని కలిగిస్తుంది."

మార్వా షాబూతి సాహెబా ఇలా తెల్పింది. "అతను మంచి నైతికత, భక్తిపరుడు, ఎల్లప్పుడూ నవ్వుతూ, ప్రేమగా, సహకరించేవాడు, దయగలవాడు, కరుణగలవాడు, గొప్పవాడు మరియు చాలా తెలివైనవాడు. అతను ఎల్లప్పుడూ తన చదువులో రాణిస్తుండేవాడు మరియు యెమెన్ అంతటా ప్రసిద్ధ వైద్యుడు. మానవాళికి సేవ చేయడంలోనూ, అహ్మదీయత్‌కు సేవ చేయడంలోనూ ఆయన ముందుండేవారు. అతను అహ్మదీయులు మరియు అహ్మదీయేతరుల మధ్య ఒకేలా ప్రేమించబడ్డాడు .అహ్మదీయులు మరియు అహ్మదీయేతరులు కూడ వారి మరణం వలన చాలా బాధ పడ్డారు.

అహ్మదీయేతరులు కూడా తమ మనోభావాలను వ్యక్తం చేశారు. యెమెన్‌లోని డాక్టర్స్ యూనియన్ ఈ క్రింది ప్రకటన చేసింది, "జనరల్ సర్జరీ కన్సల్టెంట్ డాక్టర్ మన్సూర్ షబూతి మరణించినారని మేము విచారంతో మరియు బాధతో ప్రకటిస్తున్నాము. ఫలాన తేదీన ఆయన మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మరల మెడికల్ కౌన్సిల్ వారే ఇలా ప్రకటించారు. "అతని రహస్య మరణం వైద్య వర్గాలలో చాలా ఆందోళన మరియు ఆందోళనను కలిగించింది. ఇప్పటివరకు లభించిన వివరాల ప్రకారం, అరెస్టుకు ముందు వైద్యుడు మన్సూర్ చాలా ఆరోగ్యంగా ఉన్నాడు. అతని అరెస్టుకు కారణం తెలియరాలేదు మరియు రెండు వారాలుగా అతన్ని ఎక్కడికి తీసుకెళ్లారు అనే సమాచారం లేదు. అతని మరణానికి ఒకటి లేదా రెండు రోజుల ముందు అతను చాలా పేలవమైన స్థితిలో తిరిగి వచ్చాడు. "


అతని అహ్మదీయేతర స్నేహితులు కొందరు కూడా అతని గురించి సోషల్ మీడియాలో రాశారు. అహ్మదీయేతర వైద్యుడు ఖాలీద్ అదీబ్ ఇలా అంటాడు, "నేను మొదటిసారిగా సనాలోని ఆసుపత్రిలోని అత్యవసర వార్డులో పని చేయడానికి వెళ్ళినప్పుడు, ఒక యువ వైద్యుడి చుట్టూ చాలా మంది వైద్యులు నిలబడి ఉండటం చూశాను. నా విచారణలో, జనరల్ సర్జరీ కన్సల్టెంట్ అయిన డాక్టర్ మన్సూర్ షబూతి అని ఒకరు నాకు చెప్పారు మరియు అతను చాలా కష్టపడి పనిచేసే డాక్టర్ మరియు అతనితో పని చేయడం చాలా సులభం. వైద్యులు మరియు విద్యార్థులందరూ అతనితో డ్యూటీలో ఉండటానికి ఇష్టపడతారు, ఎందుకంటే అతను ప్రతి ఒక్కరికీ తనకు సాధ్యమైనంత ఎక్కువ జ్ఞానాన్ని అందించడానికి ప్రయత్నిస్తాడు. అతను డబ్బు కోసం, హోదా కోసం లేదా కీర్తి కోసం అత్యాశపడలేదు.' మరణించిన వ్యక్తి చాలా ప్రశాంతమైన స్వభావం కలిగి ఉన్నాడు, చాలా ప్రశాంతంగా ఉన్నాడు మరియు అతడు తన ఆరోగ్యాన్ని బాగా చూసుకున్నాడు. అతను ఎప్పుడూ నవ్వుతూ చాలా దయగా ఉండేవాడు. అతనికి ప్రపంచం పట్ల అభిమానం మరియు అహంకారం ఏ మాత్రం లేకుండెను."

మరొక వ్యక్తి ఇలా వ్రాశాడు, "అతని మరణం యెమెన్‌కు తీరని లోటు. యెమెన్ స్వచ్ఛమైన హృదయం ఉన్న మరియు అనారోగ్యంతో ఉన్నవారికి సేవ చేయడంలో తన జీవితాన్ని గడిపిన నీతిమంతుడిని కోల్పోయింది."

మరొక వ్యక్తి ఇలా వ్రాశాడు, "డాక్టర్ మన్సూర్‌కు వైద్యం చేసే హస్తం ఉంది మరియు ఉన్నతమైన నైతికత ఉంది." దక్షిణ యెమెన్‌లోని అన్ని వార్తాపత్రికలు అతని మరణ వార్తను వివిధ శీర్షికలతో ప్రచురించాయి, ఉదాహరణకు, "ప్రఖ్యాత వైద్యుడి హత్య", "అత్యంత ప్రఖ్యాత వైద్యుడి మరణం", "అత్యంత ప్రసిద్ధ వైద్యుని క్యాప్చర్" .

మొత్తానికి అతని వల్ల యెమెన్‌లో అహ్మదీయత్ అనే పేరు బాగా వ్యాపించిందని, అల్లాహ్ కోరుకుంటే ఇది తబ్లీగ్‌కు మూలంగా మారుతుందని కూడా ఎవరో నాకు వ్రాశారు. సర్వశక్తిమంతుడైన అల్లా మరణించిన వారి పట్ల క్షమాపణ మరియు దయతో వ్యవహరిస్తాడు, అతని స్థితిని ఉన్నతీకరించి, అతని కుటుంబానికి సహనం మరియు శక్తిని ప్రసాదిస్తాడు. పరిస్థితులు మెరుగుపడాలి. ప్రస్తుతం అక్కడ ఉన్న చిన్న కమ్యూనిటీలో ఖైదు చేయబడిన వారు, సర్వశక్తిమంతుడైన అల్లా వారి విడుదలకు త్వరితగతిన మార్గాలను తెరుచుగాకా!.

రెండవ ప్రస్తావన, గౌరవనీయులైన సలావుద్దీన్ ముహమ్మద్ సలేహ్ అబ్దుల్ ఖాదిర్ ఒదేహ్, ఆయన జాతీయ అధ్యక్షుడు షరీఫ్ ఒదేహ్ సాహెబ్ గారి తండ్రి. కబాబీర్ జమాత్‌కు చెందినవారు. జనవరి 31న ఆయనకు గుండె జబ్బు వచ్చింది మరియు 85 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో ఆపరేషన్ సమయంలో ఆయన కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు వసియ్యత్ చేశాడు. అతనికి భార్య, ముగ్గురు కుమారులు ముహమ్మద్ షరీఫ్ ఒదేహ్, మునీర్ ఒదేహ్ మరియు అమీర్ ఒదేహ్, అలాగే మనల్ ఒదేహ్ అనే కుమార్తె ఉన్నారు. అతనికి మనవలు మరియు మనవరాలు ఉన్నారు. అతని మనవళ్లలో ఇద్దరు, మస్రూర్, మునీర్ ఒదేహ్ మరియు బషీరుద్దీన్ మహమూద్ ఒదేహ్ జామియా యు.కే మరియు జామియా కెనడాలో చదువుతున్నారు.






షరీఫ్ ఒదేహ్ ఇలా వ్రాశాడు, "మృతుని తాత గారైన అల్-హాజ్ సలేహ్ అబ్దుల్ ఖాదిర్ ఒదేహ్ గారు ఫలస్తీన్‌లోని ప్రప్రథమ అహ్మదీయులలో ఒకరు. వారు 1928లో అహ్మదీయత్‌ను స్వీకరించారు. అతని తర్వాత, మృతుని ముత్తాత అబ్దుల్ ఖాదిర్ ఒదేహ్ కూడా కొంత కాలం తరువాత బైఅత్ చేశాడు. తరువాత మృతుడి తండ్రి ముహమ్మద్ ఒదేహ్ కూడా బైఅత్ చేశాడు. ఆ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయతో మృతుడి తండ్రి, తాత మరియు తండ్రి నుండి ముత్తాత అందరూ అహ్మదీయులే. మృతుడు 1939 లో అహ్మదీగా జన్మించాడు. అతనికి 14 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, ఒక రోజు చాలా చలి ఉన్నకూడ ఈ మృతుడు ఏదో పని కోసం బయటికి వెళ్ళాడు. చలి వాతావరణం కారణంగా తగిన దుస్తులు ధరించకపోవడంతో శరీరం స్తంభించిపోయి స్పృహతప్పి పడిపోయాడు. చాలా సేపు వెతికి పట్టుకుని ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి చాలా దయనీయంగా ఉంది మరియు వైద్యులు మొదట అతను బతికి ఉంటే అది ఒక అద్భుతం అని మరియు అతను బతికినా, అతను ఎప్పటికీ పిల్లలు పుట్టలేరని చెప్పారు. ఆ సమయంలో అక్కడ మిషనరీగా ఉన్న చౌదరి ముహమ్మద్ షరీఫ్ హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజికు ఒక లేఖ రాశారు. ఆ తరువాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయతో, అతను స్వస్థత చెందడమే కాకుండా, తరువాత వివాహం చేసుకున్నాడు మరియు సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి పిల్లలను ప్రసాదించాడు. ముగ్గురు అబ్బాయిలు మరియు ఒక అమ్మాయి. తన తండ్రిలాగే, మృతుడు తన జీవితమంతా మిషనరీలకు సేవ చేయడంలో ముందంజలో ఉండేవారు. అదేవిధంగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు అతను మనస్ఫూర్తిగా సేవ చేసేవారు. ఈ విశిష్టత వారి సంతానాన్ని తెలియజేయడానికి వచ్చిన ప్రతి వ్యక్తి ద్వారా ధృవీకరించబడింది.

షరీఫ్ ఒదేహ్ ఇలా తెలిపాడు. "అతిథులు అతని ఆతిథ్యానికి అలవాటు పడ్డారు. అతిథులు అతనితో ఉండడానికి మరియు అతని ఆతిథ్యాన్ని రుచి చూడాలని కోరుకునే వారు. ఒకసారి, ఒక ఫాద్రీ కబాబీర్ జాతీయ అధ్యక్షుడితో సమావేశానికి రావాల్సి ఉండెను. తన తండ్రి ఉన్నాడా అని అడిగాడు. అతను తన తండ్రి బయటకు వెళ్ళాడని అతనికి చెప్పాడు, దానికి ఆ ఫాద్రీ ఇలా సమాధానమిచ్చాడు, 'అతను తిరిగి వచ్చినప్పుడు నేను అతని ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తాను.' మృతుడు కూడా పేదలను మరియు నిస్సహాయులను ఆదుకునేవారు. మరియు వారి కోసం ఖర్చు చేసేవాడు. నూతన అహ్మదీయులలో ఎవరితై అహ్మదియ్యత్‌ను స్వీకరించడం వలన వారి కుటుంబీకులు, బంధువు మిత్రులు వారితో సంబంధాలు తెంచుకున్నరో అలాంటి వారు వచ్చి కబాబీర్‌లో స్థిరపడినచో మృతుడే వారి వారందరినీ దయగల తండ్రిలా చూసుకున్నారు. అతని మరణం తరువాత, ఒక మహిళ ఇలా చెప్పింది, 'నా భర్త అతనితో ఎక్కువ సమయం గడిపాడు, మరియు ఇప్పుడు అతను ఎవరి వద్దకు వెళ్లాలో తెలియదని అతను చెప్పాడు. మనకు విషయాలను వివరించే బదులు, తన చర్యల ద్వారా పనులు ఎలా చేయాలో చూపించేవాడు. మా నాన్నకు చదువు అంటే చాలా ఇష్టం మరియు అతను ఎప్పుడూ జమాఅత్‌కు చెందిన కొన్ని సాహిత్యాలన్ని చదువుతూ ఉండేవాడు, దాని కారణంగా అతని జ్ఞానం కూడా చాలా విస్తృతమైనది.

మరల షరీఫ్ సాహిబ్ ఇలా అంటాడు, "వారికి వృద్ధాప్యంలో మా సహాయం అవసరమే పడలేదు. వారికి ఎలాంటి సహాయం చేయవలసి వచ్చేది కాదు. నిజానికి, వారే మాకు సహాయం చేసేవారు. వారి పిల్లలు జమాత్‌కు సేవ చేయడమే వారికి అధిక సంతోషాన్ని కలిగించేది.

అతని మనవరాలు డాక్టర్ యాస్మిన్ ఇలా తెల్పింది, "నేను కొన్ని సంవత్సరాలు నా తాతయ్యతో కలిసి వారి ఇంట్లో నివసించాను. మా తాతగారు ప్రార్థనలు మరియు తహజ్జుద్ క్రమం తప్పకుండా చేయడాన్ని నేను గమనించాను. అతను ఎక్కువ సమయం మసీదులో మరియు జమాఅత్ ప్రధాన కార్యాలయంలో గడిపేవాడు. అతను క్రమం తప్పకుండా వంట వండి అతిథులను చూసుకునేవాడు మరియు ఇతర పనులతోపాటు జమాఅత్ స్థానిక ప్రధాన కార్యాలయాన్ని పునరుద్ధరించడంలో కూడా నిమగ్నమై ఉండేవారు. అతను జమాఅత్ పుస్తకాలను చదవడాన్ని ఎక్కువగా ఇష్టపడేవారు, వారు మరణించిన రోజున, మేము వారి మంచం మీద తెరిచి ఉన్న పుస్తకాన్ని చూశాము. ఆమె ఇంకా ఇలా చెప్పింది, "వారి ఇంటిలో కొన్ని మరమ్మతులు చేయవలసి ఉంది. ఈ మరమ్మతులు అవసరం లేదని, ఎందుకంటే అవి త్వరలో పోతాయి కాబట్టి, మరమ్మతులకు అవసరమైన డబ్బులను అవసరమైన వారికి విరాళంగా ఇవ్వడం మంచిదని చనిపోయిన మా తాత మా అమ్మమ్మతో చెప్పారు. అతని గుండె శస్త్రచికిత్స సమయంలో, వైద్యులు అతని గుండె చాలా బలహీనంగా ఉందని గమనించడమే కాకుండా, అతని ధమనులు దాదాపు పూర్తిగా చెడిపోయాయి అని చెప్పారు. ఆ సమయం వరకు వారు ఎలా నడిచారు? ఎలా తిరిగారు? అని వారే ఆశ్చర్యపోయారు. ఏది ఏమైనప్పటికీ, అతను మరణించేంత వరకు, తన చివరి క్షణం వరకు, అతను ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలనే వారు దుఆలు చేసేవారు.

షరీఫ్ ఒదేహ్ ఇలా తెలిపాడు, "నా తండ్రి తన డబ్బును ఇతరుల కోసం మనస్ఫూర్తిగా ఖర్చు చేసేవారు. ఒక రోజు, ఒక వృద్ధ బంధువు సహాయం కోసం వచ్చాడు, మా తండ్రిగారు తన జేబులో ఉన్నవన్నీ ఆ క్షణంలో అతనికి ఇచ్చాడు. దివంగత మౌలానా ఫజల్ ఇలాహి బషీర్ కబాబీర్‌లో మిషనరీగా ఉన్నప్పుడు, వమృతుడిని కబాబీర్ మసీదుకు నిధులు విరాళంగా ఇవ్వమని కోరాడు. ఆ సమయంలో, అతనికి ఎక్కడి నుండో పెద్ద మొత్తంలో డబ్బు రావడంతో ఆ డబ్బు మొత్తాన్ని మసీదుకు ఇచ్చాడు. ఒక యువకుడు కూడా ఇలా వ్రాశాడు, " తాను హెర్నియాకు శస్త్రచికిత్స చేయించుకున్నప్పుడు, అతని క్షేమం గురించి నేను అడిగాను, చాలా బాధతో ఉన్నాను అని అతడు సమాధానం ఇచ్చాడు. అంత బాధగా ఉన్నప్పుడు ఎందుకు పని చేస్తున్నారని నేను అడిగాను. అక్కడక్కడ వస్తువులను తరలించడం, పగిలిన తలుపును సరిచేయడం వంటి చిన్నచిన్న పనులు ఉన్నాయని తెలిపారు. శస్త్ర చికిత్స చేయించుకున్నందున ఎలాంటి భారమైన పని చేయకూడదని చెప్పాను. జమాత్‌కు సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నందున అలా చేయకుండా ఉండలేనని ఆయన బదులిచ్చారు.

పాలస్తీనా నుండి సైఫుద్దీన్ అబూ అసద్ ఇలా వ్రాశాడు, "నేను గౌరవనీయమైన సలావుద్దీన్ ఒదేహ్‌లో మంచితనం మరియు ధర్మాన్ని మాత్రమే గమనించాను. నేను కబాబీర్‌లో ఉన్న సమయంలో, అతను జమాఅత్‌లో నిజమైన నిష్కపటమైన సభ్యునిగా గుర్తించాను. అతను చాలా ప్రేమగలవాడు మరియు ప్రతి ఒక్కరికి సహాయం చేసేవాడు. జమాఅత్ జాతీయ అధ్యక్షుని తండ్రి అయినప్పటికీ, అతను అతిథులకు వడ్డించడం మరియు ఆతిథ్యం ఇవ్వడంలో నిమగ్నమై ఉండేవాడు. అతని ఆతిథ్యం కారణంగా, అతను జాతీయ అధ్యక్షుడి తండ్రి అని నేను తరువాత గ్రహించాను. అతను చాలా వినయంగా ఉండేవారు. అతను ఎవరో నాకు తర్వాత మరొకరు తెలిపారు.

డాక్టర్ ఐమాన్ అల్-మాలికీ ఇలా తెలిపారు. "ఫజ్ర్ నమాజ్ చదివిన వెంటనే అతను నేరుగా లంగర్ ఖానాకి వెళ్లి సాయంత్రం వరకు అలసిపోకుండా పని చేసి ఇంటికి తిరిగి వచ్చేవాడు. వారంలోని ఏడు రోజులూ ఇదే అతని దినచర్య. అతను ఖిలాఫత్‌ను అమితంగా ప్రేమించేవాడు మరియు జమాత్‌ను ఎంతగానో గౌరవించేవాడు. తన సొంత కొడుకు జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ, అతను వారికి గౌరవంగా నిలబడేవారు. అతను తన జీవితాంతం వరకు జమాత్‌కు సేవ చేయడం, బోధనలు చేయడం మరియు తన బాధ్యతలను నెరవేర్చడంలో మక్కువతో నిమగ్నమై ఉన్నాడు. ఇటువంటి అభిరుచికి ఉదాహరణలు అసాధారణం. అతను నలుగురు ఖలీఫాల కాలంలను చూశాడు మరియు ఖిలాఫత్ అంశంపై చాలా ఆసక్తికరమైన చర్చలు చేసేవారు.

ముహమ్మద్ అలోనా ఇలా వ్రాశారు, "నేను 20 సంవత్సరాల క్రితం బైఅత్ చేసాను, ఆ తర్వాత నేను కబాబీర్‌కు వెళ్ళాను. ఆయన నన్ను ఎంతో ప్రేమతో, ఆత్మీయతతో పలకరించారు. అతను జమాఅత్‌కు సేవ చేస్తున్నాడని నేను అప్పుడే గమనించాను. వృద్ధాప్యంలో ఉన్నా, యువతలో కూడా కనిపించని స్వచ్ఛతను తన పనిలో చూపించాడు. అతను చాలా దయగలవాడు మరియు సానుభూతిపరుడు "

నమల్ అజ్వా సాహెబా ఇలా వ్రాశారు, "నేను అల్-ఖలీల్ నగరానికి చెందిన దానిని. నేను నా ఇద్దరు పిల్లలతో కబాబీర్ వచ్చినప్పుడు, నాకు నివసించడానికి ఇల్లు లేదు. నేను దార్ అజ్-జియాఫత్‌లో ఉండగలిగినప్పుడు నా కుమార్తెలను అతని సంరక్షణలో వదిలివేయమని మృతుడు చెప్పాడు. ఒకటిన్నర నెలలు, వారు నా కుమార్తెలను చూసుకున్నారు, వారికి తినడానికి ఆహారం ఇచ్చారు మరియు వారి ఇతర అవసరాలను తీర్చారు. అతను నాకు దయగల తండ్రిలాంటివాడు. అతని మరణంతో, నా ఆత్మ నా శరీరాన్ని విడిచిపెట్టినట్లు అనిపిస్తుంది. "

కబాబీర్ యొక్క మిషనరీ అయిన శంషోద్దీన్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "అతను మసీదు లేదా మిషన్ హౌస్‌కు చెందిన ఏ పాత వస్తువను కూడ విసిరేయడానికి ఇష్టపడేవారు కాదు. బదులుగా, అతను వాటిని సరికొత్తగా మరమ్మతులు చేసి, వాటిని మరోసారి ఉపయోగించుకునేలా చేసేవారు. (ఇది డబ్బును పొదుపు చేసే పద్ధతి, దీనిని ఇతర ప్రదేశాలలో కూడా అనుసరించాలి). కొన్నిసార్లు, ప్రజలు సహాయం కోరుతూ మసీదుకు వచ్చినప్పుడు, అతను వారిని అతిథులుగా గౌరవించడం, వారిని కూర్చోబెట్టడం మరియు వారికి ఆహారం ఇవ్వడం వంటి వాటిని కూడా చూశాను.

అతని మనవరాలు రానా ఒదే జహంగీర్ ఇలా వ్రాసింది, "మా తాత గారు తహజ్జుద్ కోసం ఉదయాన్నే నిద్రలేవడం మరియు క్రమం తప్పకుండా నమాజ్‌లు చేయడాన్ని నేను చూశాను. మా తాత గారు పేదల పట్ల ఎంతో శ్రద్ధ చూపేవారు. తన కోసం కూడా డబ్బు ఖర్చు చేసుకోమని ప్రజలు చెప్పేవారు, కానీ అతను ఎప్పుడూ ఇలా సమాధానం చెప్పేవాడు, 'ఈ డబ్బు అవసరమైన వారికి ఇవ్వడానికి నేను ఇష్టపడతాను.' అతనికి దేవునిపై దృఢమైన నమ్మకం మరియు ఖిలాఫత్ పట్ల అపరిమితమైన ప్రేమ ఉంది.

సర్వశక్తిమంతుడైన అల్లా మృతుడి పట్ల దయ చూపి, అతనికి క్షమాపణ ప్రసాదించి, అతని స్థితిని ఉన్నతీకరించుగాకా!. అల్లాహ్ అతని పిల్లలకు మరియు సంతానానికి ఓర్పు మరియు ధైర్యాన్ని ప్రసాదించుగాకా!. మరియు తన సద్గుణాలను కొనసాగించడానికి వారికి భాగ్యాన్ని కల్పించుగాకా!.

తదుపరి ప్రస్తావన రబ్వాలో సేవ చేస్తున్న మిషనరీ కరమతుల్లా ఖాదీమ్ భార్య రెహానా ఫర్హత్ గారిది. ఆమె జనవరి 29న మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. గుజరాత్ జిల్లాలో ఉన్న బులానీకి చెందిన ఆమె ముత్తాత హజ్రత్ మున్షీ జలాలుద్దీన్ రజి ద్వారా అహ్మదీయత్ వారి కుటుంబంలోకి ప్రవేశించింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అంజుమ్-ఎ-ఆథమ్ యొక్క అనుబంధంలో చేర్చబడిన 313 సహచరుల జాబితాలో మొదటి పేరు వారిది.

ఆమెకు భర్త, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆమె కుమారుడు ఎహ్సానుల్లా సాహిబ్ ప్రస్తుతం స్పెయిన్‌లో మిషనరీగా సేవచేస్తున్నాడు. జమాఅత్ మైదానంలో పని చేయడం వల్ల అతను తన తల్లి జనాజ నమాజ్ మరియు అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు. ఆమె భర్త, కరమతుల్లా ఖాదీమ్, జీవిత-భక్తుడు మరియు మిషనరీ. ఆమె అల్లుడు ఆసిఫ్ మహమూద్ బట్ కూడా టాంజానియాలో మిషనరీగా సేవచేస్తున్నాడు.

ఆమె కుమారుడు, మిషనరీ అయిన ఎహ్సానుల్లా సాహిబ్ ఇలా వ్రాశాడు, "ఆమె మాకు నిరంతరం ప్రార్థనల పందిరి వలే ఉండేవారు. ఆమె చాలా భావోద్వేగంతో తహజ్జుద్ నమాజ్‌లు చేసేవారు. పని చేస్తూ, నడుస్తూ ఉంటూనే ఆమె హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖులాఫా యొక్క దుఆలను, నజములను చదువుతూ ఉండేవారు. ఈ విధంగా, ఆమె చుట్టూ ఉన్న పిల్లలు కూడా ఆ నజములను నేర్చుకునేవారు. ఆమె జమాత్‌కు చందాలు చెల్లించడం మరియు సేవలను అందించడంలో క్రమం తప్పకుండా ఉండేది. ఆమె ఆరోగ్యం అనుమతించే వరకు, ఆమె క్రమం తప్పకుండా జమాత్ కార్యక్రమాలకు హాజరవుతూ ఉండేది. ఆమె చాలా కృతజ్ఞత, సంతృప్తిగా మరియు సహనశీలిగా జీవించేవారు. ఆమె అహ్మదీ మహిళగా గర్వపడింది. ఆమె కుమార్తె, నుమనా నుస్రత్ ఇలా వ్రాస్తూ, "ఆమె చాలా కృతజ్ఞతతో ఉండే ప్రత్యేక గుణం కలిగి ఉంది. తన ఒక్క కుమారుడిని జమాఅత్‌కు అంకితం చేశావని ఎవరైనా ఆమెను పొగిడితే, ఆమె వినయంగా మరియు కృతజ్ఞతతో ఇలా సమాధానం చెబుతుంది, 'అల్లాహ్‌కు నేను నా ఒక కొడుకును ఇచ్చినందుకు అతడు నాకు చాలా మందిని ఇచ్చినందుకు సర్వశక్తిమంతుడైన అల్లాకు నేను ఎలా కృతజ్ఞతలు చెప్పగలను,' అనగా ఆమె తన మనుమలను గూర్చి చెప్పేవారు. మరియు అహ్మదీయులందరూ జీవిత భక్తులని ఆమె చెబుతుండేవారు.

ఆమె రబ్వాలో జన్మించింది. కావున రబ్వా ప్రగతిని చూసి ఆమే చాలా సంతోషించింది. ఆమె మంచి మర్యాదలు కలిగిన బలమైన మహిళగా పేరు పొందింది. సంతృప్తిగా మరియు సరళంగా ఉండటంతో పాటు, ఆమె మర్యాదలతో కూడిన జీవితాన్ని గడిపింది. తనకు జీవితంలో అన్ని సౌకర్యాలు కల్పించారని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మిషనరీ యొక్క భత్యం సరిపోదని ఆమె ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదు. "ఇప్పుడు నాకు లభించిన ఆశీర్వాదాలు మరెక్కడా పొందలేను" అని ఆమె చెప్పేది. జమాఅత్‌పై దాఖలైన వ్యాజ్యాల కారణంగా, ఆమె కుమారుడు 2017లో వలస వెళ్లాల్సి వచ్చింది. నేను చెప్పినట్లుగా, అతను అంత్యక్రియలకు హాజరు కాలేక పోవడానికి ఇతర కారణాలున్నాయి. అతను పాకిస్తాన్ వెళ్ళడం సాధ్యం కాదు, మరియు ఆమె తన అనారోగ్యం కారణంగా బలహీనత కారణంగా తన కుమారుడిని చూడడానికి వెళ్ళలేకపోయింది. అయినప్పటికీ, ఓర్పు మరియు అంకితభావంతో జీవిత-భక్తుడిగా తన విధులను నిర్వర్తించమని ఆమె తన కొడుకుకు ఎల్లప్పుడూ సలహా ఇస్తుండేవారు.

ఆమె కోడలు ఇలా చెబుతోంది, "ఆమె చాలా బాధతో మరియు ఉత్సాహంతో తహజ్జుద్ నమాజ్ చేసేవారు. ఆమె సత్య స్వప్నాలను కూడ చూసేవారు. ఆమె నిజమయ్యే స్పష్టమైన కలలను చూసేవారు. వాటిని గూర్చి తెలుసుకున్నప్పుడు మేమందరం ఆశ్చర్యపోయేవారము. " మరల వారి కుమారుడు కూడ ఇలా వ్రాసాడు. కొన్ని వ్యాజ్యాల కారణంగా వలస వెళ్లాల్సి వచ్చిందని, ఆమె అనారోగ్యం కారణంగా తనని చూడడానికి రాలేకపోయింది. అయినప్పటికీ, ఆమె ఎప్పుడూ విచారం వ్యక్తం చేయలేదు. తన జీవిత భక్తిని స్థిరత్వంతో నెరవేర్చుకోవాలని ఆమె తన కొడుకుకు ఎప్పుడూ సలహా ఇస్తుండేది. నేటి రోజుల్లో సంప్రదింపులలో ఉండటం చాలా సులువు. అయినా కూడ తన తల్లి ప్రేమ కుమారుడి ప్రవృత్తి జీవిత-భక్తుడి పనిలో అడ్డంకిగా మారకుండా చూసుకునేది. చాలా కాలం అయిందని, తన కుమారుని వద్దకు వెళ్ళేందుకు అనుమతించమని వర్తమాన ఖలీఫాకు లేఖ రాస్తే, ఆమెకు కొన్ని ఏర్పాట్లు చేస్తారని ఎవరో చెప్పారు. అందుకు ఆమే తన కుమారుడిని అంకితం చేశానని, అలాంటి అభ్యర్థనలు చేయనని వారికి సమాధానం ఇచ్చింది.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెపై తన దయను కురిపించి, ఆమెకు క్షమాపణ ప్రసాదించి, ఆమె స్థానాన్ని ఉన్నతీకరించుగాకా!. అతను ఆమె కుటుంబానికి సహనం మరియు ధైర్యాన్ని కూడా ప్రసాదించుగాకా!. ఆమీన్.

---

**(1వ పేజి తరువాత తఫ్సీర్ )**

కావున ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంను చూసినట్లయితే తగాదలకు చెందిన తీర్మాణలు కూడ మస్జిద్‌లలోనే చేసేవారు. ఖజా కార్యాలయం కూడ మస్జిద్‌లోనే కొనసాగేది. విద్యా బోధనలు కూడ మస్జిద్‌లోనే చెప్పేవారు. వీటి ద్వారా తెలియునదేమనగా, మస్జిద్ కేవలం అల్లాహ్ అల్లాహ్ అని స్మరించుకోవడానికే కాదు, జాతి ప్రయోజనాలకు సంబంధించిన ఇతర కార్యక్రమాలను కూడ మస్జిద్‌లలో నిర్వహించవచ్చును. ఎందుకనగా మానవుడు కేవలం సుబుహానల్లాహ్ సుబుహానల్లాహ్ అని ఉచ్చరించడాన్నే ఇస్లాం దైవస్మరణగా పేర్కొనలేదు. ఒకవేళ ఎవరైన ఒక వితంతువుకు సహాయాన్ని అందించిన అదికూడ ధార్మిక సేవగానే పరిగణించబడుతుంది. ఒకవేళ ఎవరైన అనాథలను పోషించిన అది కూడ ధార్మిక సేవగానే పరిగణించబడుతుంది. ఒకవేళ ఎవరైన ప్రజల మధ్య ఉన్నటు వంటి సమస్యాత్మక అంశాలను పరిష్కరించి, వారి మధ్య సఖ్యతను కూర్చినచో అది కూడ ధార్మిక సేవగానే పరిగణించబడుతుంది. మొత్తానికి జాతి ప్రజలకు ప్రయోజనం చేకూరునట్టి ప్రతి పని మరియు జాతి ప్రజల సుగుణాల, ఆధ్యాత్మిక ప్రామాణికతను పెంచునట్టి ప్రతి కార్యక్రమము కూడ దైవస్మరణ, ధార్మిక సేవగానే పరిగణించబడుతుంది. ఆ కార్యక్రమాలన్నియు మస్జిద్‌లో నిర్వహించడం సమంజసమే అవుతుంది. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒకవేళ ఎవరైన అతిథి వచ్చినచో హుజూర్ (స) మస్జిద్‌లోనే అనుచరులను ఉద్దేశించి " ఫలాన అతిథి వచ్చాడు. మీలో ఎవరు అతనిని తమ వెంట తీసుకవెళ్ళగలరు?" అని అడిగేవారు. ఒక విధముగా చూసినచో ఇది భోజనానికి సంబంధించిన విషయం. కాని వాస్తవానికి ఇది కూడ ధార్మిక కార్యక్రమమే. ఎందుకనగా తద్వార ఒక ధార్మిక అవసరం పూర్తి గావించబడుతుంది. ప్రజలు పొరపాటు ధార్మికసేవా భావాన్ని చాలా పరిమితం చేశారు. వాస్తవానికి మానవున్ని దేవునితో అనుసంధానం చేయడానికే ధర్మము అవతరిస్తుంది. కావున మానవుడు సేవా కార్యక్రమము చేపట్టనంత వరకు దేవుడు మానవుని కొరకు ప్రత్యక్షంకాడు. నిజానికి అతడు (దేవుడు)అనాథలను పోషించేవారి కొరకు ప్రత్యక్షమవుతాడు. అతడు వితంతువులకు సేవచేయువారి కొరకు ప్రత్యక్షమవుతాడు. అతడు అన్యారాధులకు ప్రచారం చేయువారి కొరకు ప్రత్యక్షమవుతాడు. అతడు కష్టాలలో ఉన్న విశ్వాసులకు సహాయం చేయువారి కొరకు ప్రత్యక్షమవుతాడు. కావున ఇలాంటి అంశాలను గూర్చి మస్జిద్‌లో కార్యక్రమాలను నిర్వహించినచో అవి ప్రాపంచిక కార్యక్రమాలు అనబడవు. అవి కూడ ధార్మిక కార్యక్రమాలలోనే భాగంగా పరిగణించబడుతాయి. అం మస్జిద్‌లలో ప్రత్యేకించి వ్యక్తిగత పనులను గూర్చి మాట్లాడుకోకూడదని అడ్డుకోవడం జరిగింది. ఉదా॥ ఒకవేళ మీరు ఎవరితోనైన మీ కుమార్తె వివాహ పనులు ఎంత వరకు వచ్చాయి? లేదా నా పదోన్నతి విషయంలో సమస్య వచ్చి పడింది. నా అధికారి అంగీకరించడం లేదు వంటి మాటలు మస్జిద్‌లో మాట్లాడుకోవడం సమంజసం కాదు. అం ఇమాం మాట్లాడవచ్చును. ఎందుకనగా అతనిపై పూర్తి జాతి ప్రజల బాధ్యత ఉంటుంది. కావున ఆ బాధ్యత హక్కును నెరవేర్చడంలో బాగంగానే అవసరమైనప్పుడు అతడు ఈ అంశాలపై ప్రజలతో చర్చించవచ్చును. మొత్తానికి మస్జిద్‌లో ప్రత్యేకించి వ్యక్తిగత విషయాలను గూర్చి మాట్లాడకూడదు. ఉదా॥ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకవేళ ఎవరి వస్తువైన పడిపోయినా కూడ దానిని గూర్చి మస్జిద్‌లో ప్రకటన చేయకూడదు. కావున తెలియునదేమనగా మస్జిద్‌లు కేవలం దైవస్మరణ కోసమే కాకుండా మానవుని దేశ, పాలన, విజ్ఞాన, జాతి ప్రజల అభ్యున్నతి, ప్రగతితో ముడిపడి ఉన్నటు వంటి అంశాలను చర్చించు కోవడానికి ఉపయోగపడుతాయి. కాని తగాద, అల్లరులు, విపత్తి, చట్ట విరుద్ధమైన పనులకు చెందిన పనులేవైన వాటిని మీరు జాతియవాదం, పాలనదక్షిత, మతపరమైన కార్యము, ధార్మికత ఏ విధముగానైన పిలుచుకో వాటిని గూర్చి మస్జిద్‌లో మాట్లాడు కొనుటకు అనుమతి లేదు. ఎందుకనగా ఇస్లాం మస్జిద్‌ను దైవగృహంగా, దానిని దైవస్మరణ కోసం ప్రత్యేకించబడిన ప్రాంతంగా నిర్ణయించింది.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 6, పుట 27-29).**

# ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వస్సలాం జీవిత చరిత్ర
# వైభవో పేతమైన మక్కా విజయపు కోణంలో

ప్రస్థానమునకు 8వ సంవత్సరము రమజాన్ మాసం అనగా క్రి.శ 629 డిసంబర్‌లో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్‌లో ఇస్లాంను స్థిరపరచిన అంతిమ యుద్ధము కొరకు పయనమైరి. ఈ సంఘటన ఇట్లు సంభవించెను. హుదైబియా శాంతి ఒప్పందము సందర్భమున ఇట్లు తీర్మాణించ బడియుండెను. ఇష్టమున్న వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పక్షమున చేరవచ్చును. ఒకరు మరొకరిపై దాడికి దిగి ఒప్పందమును భంగపరచితే తప్ప పది సంవత్సరాల వరకు ఇరువురికి పరస్పరం యుద్ధము చేయు అనుమతి లేదు. ఈ ఒప్పందాను సారము బనూబకర్ అను అరబ్ జాతి మక్కా వారి పక్షమున జతకట్టెను. ఖజాఅ జాతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసెను. అరబ్ అవిశ్వాసులు ఒప్పందమును తక్కువే పాటించేవారు. ప్రత్యేకముగా ముస్లిముల విషయంలో. బనూబకర్‌కు ఖజాఅ జాతితో ప్రాచీన విభేదము యుండెను. హుదైబియా శాంతి ఒప్పందమైన కొంత కాలము తరువాత వారు మక్కా వారిని ఇట్లు పురిగొల్పిరి. ఒప్పందము వలన ఖజాఅ వారు సంతృప్తిగా ఉన్నారు. కావున వారితో మనము ప్రతీకారము తీర్చుకొనుటకు ఇదే మంచి అవకాశము. కనుక మక్కా ఖురైష్, బనూబకర్ కలసి ఖజాఅ జాతిపై రాత్రికి రాత్రి గుప్త దాడి చేసి వారిలో చాలా మందిని హతమార్చిరి. ఖురైష్ బనూబకర్ వారితో కలసి ఈ దాడి చేశారని ఖజాఅకు తెలియగానే ఈ ఒప్పంద ఉల్లంఘన విషయమును తెలుపుటకు 40 మందిని వేగంగా పరుగెత్తే ఒంటెలతో మదీనా పంపిరి. పరస్పరం ఒప్పందము మెరకు ఇప్పుడు మా ప్రతికారము తీసుకొనుటకు మీరు మక్కాపై దాడి చేయగలరని రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లంను వారు కోరిరి. ఈ బృందం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా వారిట్లు అనిరి. మీ దు:ఖము, మా దు:ఖము. నేను నా ఒప్పందము పై స్థిరముగా నున్నాను. ఈ కురుస్తున్నా మేఘాలలో (అప్పుడు వర్షం కురుస్తుంది) నుండి వర్షం పడచున్నట్లు అతి త్వరలోనే ముస్లిం సైన్యములు మీ సహాయము కొరకు చేరును. మక్కా వారికి ఈ బృందం గురించి తెలిసిప్పుడు వారు తీవ్ర ఆందోళనకు గురి అయ్యి ముస్లింలను దాడి నుండి విరమింపజేయుటకు అబూసుఫ్యాన్‌ను మదీనా పంపిరి. అబూసుఫ్యాన్ మదీనా చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఇట్లు ఒత్తిడి చేసెను. హుదైబియా శాంతి ఒప్పందము సమయములో నేను లేను . కావున నూతనంగా ఒప్పందము కుదుర్చుకొనెదము. కాని జవాబు చెప్పడంతో రహస్యము బహిర్గతమవుతుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని మాటకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అబూసుఫ్యాన్ నిరాశతో భయపడి మస్జిద్‌లో నిలబడి ఇట్లు ప్రకటించెను. ఓ ప్రజలారా! నేను మక్కా వారి తరుపున మీతో నూతన శాంతి ప్రకటన చేయుచున్నాను.

ఈ మాట విని ముస్లింలు అతని అవివేకముపై నవ్విరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. అబూసుఫ్యాన్ నీవు ఇది ఏకపక్షముగా ప్రకటించుచున్నావు. మేము నీతో ఎలాంటి ఒప్పందము కుదుర్చుకోలేదు.

ఇంతలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నలువైపులలో ముస్లిం జాతులన్నిటి వద్దకు దూతలను పంపిరి. ముస్లిం జాతులన్ని సిద్ధమై ఉన్నట్లు, అవి మక్కా వైపు వెళ్ళుచుండగా మార్గమధ్యలో కలుస్తాయని వార్తలు అందిన తరువాత మదీనా ప్రజలు ఆయుధాలు ధరించవలెనని ఆజ్ఞాపించిరి. క్రీ.శ 630 జనవరి మొదటి తేదీన ఈ సైన్యము మదీనా నుండి బయలుదేరెను. మార్గమధ్యలో నలువైపుల నుండి ముస్లిం జాతులు వచ్చి చేరుచుండెను. కొన్ని మైళ్ళ దూరం ప్రయాణించిన తరువాత ఈ సైన్యము ఫారాన్ వనములో ప్రవేశించినప్పుడు దీని సంఖ్య సులెమాన్ సందేశహరుని భవిష్యవాణి ప్రకారము 10వేలకు చేరుకున్నది. ఈ సైన్యము ఇటు మక్కా వైపు వెళ్ళుచుండెను. అటు మక్కా వారు ప్రస్తుత పరిస్థితులపై ఉన్న ఈ స్తబ్దత వలన మరింత ఆందోళన చెందుచుండిరి. తుదకు వారు సలహా చేసుకొని ముస్లిం అసలు ఏమి చేయుచున్నారో తెలుసుకొనుటకు మరల అబూసుఫ్యాన్‌ను మక్కానుండి బయటికి పంపిరి. మక్కా నుండి ఒకమైలు దూరాన బయటికి రాగానే అరణ్యమంత అగ్నితో ప్రకాశించుచున్నట్లు అబూసుఫ్యాన్ చూసెను. అన్ని గుడారాల ముందు నిప్పు రాజేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞాపించిరి. అరణ్యములో 10వేల మంది కొరకు ఏర్పాటు చేసిన గుడారాల ముందు ప్రకాశించుచున్న ఈ అగ్ని ఎంతో భయంకర దృశ్యాన్ని సృష్టించెను. ఇది ఏమిటి? ఆకాశము నుండి ఏదైనా సైన్యము దిగినదా? అని అబుసుఫ్యాన్ తన అనుచరులను ప్రశ్నించెను. ఎందుకనగా అరబ్‌లోని ఏజాతి సైన్యం ఇంత పెద్దగా లేదు. అతని సహచరులు వివిధ జాతుల పేర్లు చెప్పిరి. కాని అరబ్‌లో ఎవరికి కూడ ఇంత పెద్ద సైన్యము లేదని అబూసుఫ్యాన్ సమాధాన మిచ్చెను. వీరు మాట్లాడుకుంటున్న మధ్యలోనే చీకటిలో అబూ హన్జల! (ఇది అబూ సుఫ్యాన్ మారు పేరు) అని ఎవరో పిలిచారు. అటువైపు తిరిగిచూసిన అబూసుఫ్యాన్ అబ్బాస్! నీవు ఇక్కడెక్కడా! అని ఆశ్చర్యముతో ప్రశ్నించెను. అందుకు అబ్బాస్ ఇట్లనిరి: ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యము ఇక్కడే ఉన్నది. మీరు ఏదైనా ఉపాయము ఆలోచించినచో పరాజయము, అవమానము మీ వాకిట్లో ఉన్నదని తెలిపిరి. వారు అబూసుఫ్యాన్‌కు ప్రాచీన మిత్రులు. ఈ సంభాషణల తరువాత తన వాహనముపై కూర్చొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ముందు హాజర్ కావలెనని వారు అబూసుఫ్యాన్‌ను బలవంతముచేసిరి. అతని హస్తము లాగి తన ఒంటేపై తన వెంట కూర్చోబెట్టుకొని, ఒంటెను పరుగెత్తించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పహారా ఇస్తున్నా హ్రజత్ ఉమర్ (రజి) అబూసుఫ్యాన్‌ను ఎక్కడ హతమార్చునో అని అబ్బాస్ భయపడుచుండిరి. కాని మీలో ఎవరికైనా అబూసుఫ్యాన్ కనిపించినచో అతనిని హతమార్చకూడదని అంతకు ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించి ఉండిరి. వారు అబూసుఫ్యాన్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టినప్పుడు అతడు చూసిన ఈ దృశ్యమంతయు అబూసుఫ్యాన్ హృదయములో ఒక పెద్ద మార్పుకు నాంది పలుకెను. కొన్ని సంవత్సరాల క్రితమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తన ఒక మిత్రునితో కలసి మక్కా నుండి బయటకు వెళ్లిపోవునట్లు మేము బలవంతము చేసియుంటిమి. కాని 7 సంవత్సరాలు పూర్తి కాగానే వారు 10వేల మంది పవిత్రులతో కలసి మక్కాపై దౌర్జన్యము, హింసతో గాకుండా సమంజసమైన పద్ధతిలో దాడి చేయుటకు వచ్చిరని వారిని ఎదుర్కొను శక్తి మక్కా వారికి లేదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశమునకు చేరుకునే లోపు ఇటువంటి ఆలోచనలతో భయము, భీతి వలన అబూసుఫ్యాన్ నోట మాట రాని పరిస్థితి ఏర్పడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పరిస్థితిని చూసి ఇట్లనిరి. అబ్బాస్! అబూసుఫ్యాన్‌ను నీ వెంట తీసుకవెళ్లి, నీ వద్ద రాత్రి ఉంచుకొని ఉదయం నా ముందు ప్రవేశపెట్టుము.

ఆదేశానుసారం అబూసుఫ్యాన్ రాత్రియంతయు అబ్బాస్ (రజి) వద్ద యుండిరి. ఉదయం ఫజర్ నమాజ్ సమయమున అతన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టబడెను. ఉదయం లేచి నమాజ్ చేయు విషయం మక్కా వారికి తెలియదు. నీళ్ళతో నిండిన చెంబులను తీసుకొని అటు ఇటు తిరుగుచున్న ముస్లిములను అతడు చూసెను. ఒకరు వజూ చేసుకుటున్నట్లు, మరొకరు వరసలో నిలబడుచున్నట్లు అతనికి కనిపించెను. బహుశా ఏదో విచిత్రమైన శిక్ష నా కొరకు నిర్ణయించారని అబూసుఫ్యాన్ భయపడెను. అతడు భయపడి వీరు ఇంత పొద్దున ఏమి చేయుచున్నారని హ్రజత్ అబ్బాస్(రజి)ను అడిగెను. నీవు భయపడాల్సిందేమి లేదు. వీరు నమాజ్‌కు సిద్ధమవుచున్నారని హ్రజత్ అబ్బాస్ (రజి) అనిరి. వేలాది ముస్లింలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంవెనుక నిలబడిరి, వారు రుకూలోకి వెళ్లినప్పుడు అందరు రుకూలోకి వెళ్ళుచుండిరి. వారు (స) సాష్టంగములు చేయుచున్నప్పుడు అందరు సాష్టంగాములు చేయుచుండిరి.

ఈ దృశ్యమును అబూసుఫ్యాన్ చూసెను. హ(జ్రత్ అబ్బాస్ (రజి) కాపాల ఉ న్నందున ఆ సమయంలో నమాజ్ చేయకుండిరి. అబూసుఫ్యాన్ వారితో వీరేమి చేయుచున్నారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయునదే వారు అనుసరించుచున్నారని ప్రశ్నించగా, అబ్బాస్ (రజి) ఇట్లనిరి. నీవు ఏ ఆలోచనలో ఉన్నావు?. ఇప్పుడు నమాజ్ చేయుచున్నారు. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని అన్నపానియీలు వదలమని ఆదేశించినచో వీరు అన్నపానియాలు వదలివేయుదురు. అబూ సుఫ్యాన్ ఇట్లనెను. నేను కిస్రా, ఖైసర్ వారి ఆస్థానములను కూడ చూసితిని. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రజలకు ఉన్న అభిమానాన్ని నేను ఏ ఇతర ప్రజలలో చూడలేదు.

తరువాత అతడు హ(జ్రత్ అబ్బాస్ (రజి)తో ఇట్లు వేడుకొనెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నేడు తమ జాతిని క్షమించమని మనవి చేయలేరా?. ప్రార్థన ముగిసిన తరువాత హ(జ్రత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌ను తీసుకొని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. వారిట్లనిరి. అబూసుఫ్యాన్! అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవము లేదను విషయము నీకు ఇంకా అర్థం కాలేదా?. అబూసుఫ్యాన్ ఇట్లనెను. నా తల్లిదండ్రులు మీ కొరకు బలి అగుగాకా!. మీరు సహనశీలురు. మర్యాదస్తులు, బంధుత్వమును నిలబెట్టువారు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవమున్నచో మాకు కొంతైనా సహాయము చేసేదని నాకిప్పుడు అర్థమైనది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ఇట్లనిరి: అబూసుఫ్యాన్ ! నేను అల్లాహ్ ప్రవక్తనని నీవు తెలుసుకునే సమయం ఇంకనూ రాలేదా? నాతల్లిదండ్రులు మీకొరకు అంకితము గాను! ఈ విషయములో నా హృదయంలో ఇంకా కొన్ని సందేహాలు గలవని అబూసుఫ్యాన్ తెలుపెను. ముస్లింల సైన్యం గుర్చి వార్త తెలుసుకొనుటకు మక్కా నుండి అబూసుఫ్యాన్‌తో కలసి వచ్చిన మిగితా ఇద్దరు అబూసుఫ్యాన్ సందేహాలను లెక్కచేయకుండా ఇస్లాంను స్వీకరించిరి. వీరిలో ఒకరు హకీమ్ హజామ్. వారి తరువాత అబూసుఫ్యాన్ కూడ ఇస్లాంను స్వీకరించెను. కాని మక్కా విజయము తరువాతయే అతను హృదయపూర్వకముగా మారిపోయెను. విశ్వసించిన తరువాత హకీమ్ బిన్ హజామ్ ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! మీరు తమ జాతిని నాశనం చేయుటకు ఈ సైన్యముతో వచ్చితిరా?. రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం ఇట్లనిరి. వీరు హింసకు పాల్పడిరి. వీరు నేరములు చేసిరి. వీరు హుదైబియాలో కుదుర్చుకున్న ఒప్పందమును ఉల్లంఘించిరి. ఖజాఅకు విర్దుదముగా క్రూరమైన యుద్ధము చేసిరి. అల్లాహ్ శాంతి ప్రసాదించిన పవిత్ర ప్రాంతములో చేసిరి. హకీమ్ బిన్ హజామ్ ఇట్లనెను. అవును . ఓ రసూలుల్లాహ్! మీ జాతి నిస్సందేహముగా అటులనే చేసెను. కాని మీరు మక్కాపై దాడి చేసే బదులు హవాజిన్ జాతిపై దాడి చేయవలెను కదా!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: ఆ జాతి క్రూరమైనదే. కాని మక్కా విజయము, ఇస్లాం ఆధిక్యము, హవాజిన్ పరాజయములన్నింటిని నా ద్వారా పూర్తి చేయునని నేను అల్లాహ్‌తో ఆశిస్తున్నాను. ఆ తరువాత ఓ రసూలుల్లాహ్! మక్కా వారు ఖడ్గము పట్టుకుకొననిచో వారు సురక్షితముగా ఉండగలరా?. అని అబూసుఫ్యాన్ అడిగెను. వారిట్లనిరి? అవును. తమ ఇంటి ద్వారములు మూసుకున్న ప్రతి వ్యక్తికి రక్షణ లభించును. హ(జ్రత్ అబ్బాస్ ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! అబూసుఫ్యాన్ కాస్త గౌరవము గల వ్యక్తి అని గుర్తుచేయగా, వారు (స) ఇట్లనిరి: అతని గౌరవమును కూడ గుర్తించడం చాలా మంచిది. ఎవరైతే అబూసుఫ్యాన్ గృహములో ప్రవేశించెదరో వారికి కూడ రక్షణ లభించును.

ఎవరైతే కాబా మస్జిద్‌లో ప్రవేశించెదరో వారు కూడ రక్షణ పొందెదరు. తన ఆయుధములను పడవేసిన వారు రక్షణ పొందెదరు. తమ ద్వారములను మూసుకొని కూర్చున్న వారికి రక్షణ లభించును. హకీమ్ బిన్ హజామ్ ఇంట్లో ప్రవేశించిన వారికి రక్షణ లభించును. ఆ తరువాత బిలాల్ హబ్షి (రజి)కి సోదరులైనా అబూరవీహ గురించి ఇట్లనిరి. మేము మా పతాకమును అబూరవీహకు ఇచ్చుచున్నాము. అబూరవీహ పతాకము క్రింద నిలచిన వ్యక్తులను కూడ మేము ఏమి చేయము. ఆపై ఎవరైతే అబూరవీహ పతాకము క్రిందికి చేరుదురో వారికి రక్షణ కల్పించబడునని ప్రకటించుమని బిలాల్(ర)కు తెలుపడం జరిగింది.

ఈ ఆదేశములో ఎంతో గొప్ప వివేకము గలదు. మక్కా వారు బిలాల్ (రజి) కాళ్ళనుతాళ్లతో కట్టి వారిని మక్కా వీధులలో ఈడ్చుకెళ్ళేవారు. మక్కా వీధులు, మక్కా మైదానము బిలాల్ కొరకు శాంతియుతంగా లేక శిక్ష, అవమానము, ఎగతాళి ప్రాంతములుగా గోచరించసాగెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు భావించిరి. బిలాల్ హృదయము నేడు ప్రతీకారము కొరకు తహతహలాడు చుండును. ఈ విశ్వాసపాత్రుడైనా అనుచరుని ప్రతీకారము తీర్చుకొనుట కూడ ముఖ్యమే. కాని మా ప్రతీకారము ఇస్లాం బోధనలకు అనుకూలముగా ఉండడం కూడ అనివార్యము. అందుకే ఖడ్గముతో శత్రువుల తలలు నరకి బిలాల్ యొక్క ప్రతీకారము తీసుకోకుండా, బిలాల్ సోదరునికి ఒక పతాకమునిచ్చి, నేడు నా సోదరుని పతాకము క్రిందచేరిన వారికి ఎలాంటి ప్రాణహాని ఉండదని ప్రకటించి ప్రతీకారము తీర్చుకొమ్మని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్‌ను ఆదేశించిరి. ఇది ఎంతటి మధురమైన, అందమైన ప్రతీకారము. ఓ మక్కా ప్రజలారా! రమ్ము నా సోదరుని పతాకము క్రింద నిలబడుము! మీకు శాంతి ప్రసాదించబడునని బిలాల్ (రజి) పెద్ద ధ్వనితో ప్రకటించుచున్నప్పుడు అతని హృదయములో ప్రతీకార భావము తగ్గవచ్చును. అంతేగాకా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా కొరకు సూచించిన ప్రతీకారము కంటే గొప్ప, అందమైన ప్రతీకారము మరొకటి ఉండదని అతను అర్థము చేసుకొని ఉ ండవచ్చును.

సైన్యము మక్కా వైపు వెళ్లుచున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ(జ్రత్ అబ్బాస్ (రజి) ను ఇట్లు ఆదేశించిరి. ముస్లింల సైన్యమును దాని త్యాగ స్ఫూర్తిని చూపించుటకు అబూసుఫ్యాన్‌ను అతని సహచరులను తీసుకొని రహదారి ప్రక్కన నిలబడుము. హ(జ్రత్ అబ్బాస్ (రజి) అటులనే చెసిరి. మక్కా వారు తమకు సహాయము లభించునని నమ్ముకున్న ఒక్కొక్క అరబ్ జాతి సైన్యం అబూసుఫ్యాన్ మరియు అతని సహచరుల ముందు నుండి వెళ్ళడం ప్రారంభించెను. నేడు వారు అవిశ్వాస పతాకము క్రింద కాకుండా ఇస్లాం పతాకమును ఎగరవేయుచుండిరి. వారి నోట శక్తి వంతుడైనఅల్లాహ్ ఏకత్వము ప్రతిధ్వనించుచుండెను. మాక్క వారు ఊహించినట్లు వీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణంను హరించుటకు గాకుండా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు తమ రక్తపు తుది బొట్టును కూడ ప్రవహింపజేచుటకు సిద్దమైరి. అల్లాహ్ ఏకత్వమును, దాని ప్రచారమును ప్రపంచములో స్థిరపర్చాలన్నదే వారి బలమైన తుది కోరిక. ఒకసైన్యము తరువాత మరో సైన్యము మక్కా వైపు కదులుచుండెను. ఈ క్రమములోనే అశ్జ జాతి సైన్యము కూడ ముందుకు వెళ్ళుచుండెను. వారి ముఖములో, వారి నినాదాలలో ఇస్లాంపై మమకారం, దానికై ప్రాణాలర్పించుటకు తగిన ఉద్రేకము కనిపించుచుండెను. అబ్బాస్ వీరేజాతి వారని అబూసుఫ్యాన్ అడుగగా, వీరు అశ్జ జాతికి చెందినవారని అబ్బాస్ (రజి) సమాధానం ఇచ్చెను. అందుకు అబూసుఫ్యాన్ అబ్బాస్ (రజి) వైపు చూస్తు అరబ్ మొత్తంలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వీరే అతి పెద్ద శత్రువులుగా భావించబడేవారని తీవ్రమైన ఆశ్చర్యమును వ్యక్తపర్చసాగెను. అప్పుడు అబ్బాస్ (రజి) ఇట్లనెను. ఇది అల్లాహ్ అనుగ్రహము. అతడు కోరినప్పుడు వీరి హృదయాలలో ఇస్లాంకై ప్రేమను పుట్టించెను. అందరి తరువాత ముహాజిర్ల, అన్సార్‌ల సైన్యమును తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా వైపు వెళ్ళుచుండిరి. వీరి సంఖ్య రెండు వేలకుపైగా గలదు. వీరు తల నుండి పాదముల వరకు రక్షణ కవచమును ధరించి ఉండిరి. హ(జ్రత్ ఉమర్ (రజి) వీరి వరసలను చక్కదిద్దుచూ వరుసల మధ్య సమాన దూరము ఉండునట్లు జాగ్రతగా అడుగులు వేయమని సూచించుచుండిరి. ఈ ప్రారంభ ఇస్లాం ప్రేమికుల ఉత్సాహం, వారి దృఢ సంకల్పం, వారి ధైర్యం వారి ముఖముల నుండి ప్రత్యక్షమగుచుండెను. వారిని చూడగానే అబూసుఫ్యాన్ గుండే తరుక్కుపోయెను. దాంతో అబ్బాస్!

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 13 - JUN- 2024 Issue No - 24

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వీరేవరని వారిని ప్రశ్నించెను. అన్సార్, ముహాజిర్ల సైన్యముతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళుచున్నారని సమాధానం ఇచ్చిరి. ఈ సైన్యమును ఎదుర్కొను శక్తి ప్రపంచములో ఎవరికి ఉన్నదని అబూసుఫ్యాన్ బదులిచ్చెను. మరల అతడు అబ్బాస్ (రజి) ఇలా సంబోధించెను. అబ్బాస్! మీ సోదరుని కుమారుడు నేడు ప్రపంచములో అందరికన్న గొప్ప రాజయ్యేను. ఇప్పటికి నీ హృదయము తెరుచుకోలేదా? ఇది రాజరికము కాదు, ప్రవక్తృత్వం అని అబ్బాస్ (రజి) సమాధానం ఇచ్చెను. అవును, అవును ప్రవక్తృత్వమే గావచ్చునని అబూసుఫ్యాన్ అనెను.

అబూసుఫ్యాన్ ముందు నుండి అన్సార్ల సైన్యం వెళ్ళుచుండగా అన్సార్ సేనాపతి సాద్‌బిన్ ఉబాదాహ్ (రజి) అబూసుఫ్యాన్‌ను చూసి ఇట్లనిరి. నేడు మక్కాలో ఖడ్గ బలముతో ప్రవేశించుటకు అల్లాహ్ అనుమతించెను. నేడు ఖురైష్ జాతి అవమానపరచబడును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంఅబూసుఫ్యాన్ ముందు నుండి వెళ్ళుచుండగా ఓ రసూలుల్లాహ్ ! మీరు మీజాతిని హత్య చేయుటకు అనుమతించితిరా? అని గట్టిగా అడిగెను. అప్పుడే అన్సార్ నాయకుడు సాద్ (రజి) వారి సహచరులు “ నేడు యుద్ధము జరుగును. నేడు యుద్ధము చేయుటకు మక్కా పవిత్రత మాకు అడ్డురాదు. ఖురైష్ వారిని మేము అవమానించి తీరెదము” అని గట్టిగా అనుచుండిరి. అప్పుడు అబూసుఫ్యాన్ ఓ రసూలుల్లాహ్! మీరు ప్రపంచములో అందరికన్న గొప్ప పుణ్యులు. అందరికంటే పెద్ద దయామయులు. అందరిని మించి బంధుత్వమును రక్షించే మానవులు. నేడు మీ జాతి హింసలను మర్చిపోలేరా?. అని వేడుకొనగా, మక్కా వీధులలో దెబ్బలు తిన్న, గృహముల నుండి, ఆస్థుల నుండి బహిష్కరించబడిన ముహాజిర్ల హృదయాలలో కూడ మక్కా వారిపై దయ కలిగెను. మరల అబూసుఫ్యాన్ ఇట్లు వేడుకొనెను. ఓ రసూలుల్లాహ్! మక్కా వారి క్రూర ఘటనలు విన్న అన్సారులు నేడు మక్కా వారితో ఏ విధముగా ప్రవర్తించెదరో మాకు తెలియదని ఆవేదన చెందగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూసుఫ్యాన్ ! సాద్ వ్యాఖ్యలు తప్పు. నేడు కరుణించు దినము. అల్లాహ్ నేడు ఖురైష్, ఖానా కాబాకు గౌరవమును ప్రసాదించును. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరిని సాద్ వద్దకు పంపి, నీ పతాకము నీ కుమారుడు ఖైస్‌కు అప్పగించుమని, అన్సార్ సైన్యానికి నీ బదులు అతడు సేనాపతిగా వ్యవహరించునని సందేశమునిచ్చిరి.

ఈ విధముగా వారు మక్కా వారిని ఆనందపరచి, అన్సార్‌లకు కూడ బాధ కలుగకుండా చేసిరి. ఖైస్ మీద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పూర్తి నమ్మకం ఉండెను. ఎందుకనగా ఖైస్ చాలా నిర్మల స్వభావం గల నవయువకుడు. ఎంతటి నిర్మలమనగా వారిని గూర్చి చరిత్రలో ఇలా వ్రాయబడెను. వీరికి మరణం సమీపించినప్పుడు కొందరు వీరిని పరామర్శించుటకు వచ్చిరి. మరి కొందరు పరామర్శించుటకు రాలేదు. అందుకు వీరు నాకు తెలసిన వారిలో కొందరు నన్ను పరామర్శించుటకు ఎందుకు రాలేదని తమ మిత్రులను అడిగిరి. అందుకు వారి మిత్రులు మీరు పెద్ద ధనికులు. ఆపదలో ఉన్న వారందరికి మీరు ఋణం ఇచ్చారు. నగరంలో చాలా మంది మీకు ఋణం తిరిగి చెల్లించవలసిన వారున్నారు. బహుశా మీకు ధనము అవసరముండి మీరు ఋణము చెల్లించమని ఎక్కడ అంటారో అనే భయముతో వారు రాలేదని సమాధానం ఇచ్చిరి. అందుకు ఖైస్ అవునా! అలా అయినచో నేను నా మిత్రులకు అకరాణంగా ఇబ్బందిని కల్గించాను. కావున మీరు ఖైస్ ద్వారా ఋణం పొందినవారందరి ఋణం మాఫి చేయబడిందని నా తరుపున నగరమంతా చాటింపు చేయించగలరని వారు తెల్పిరి. అప్పుడు వారిని పరామర్శించుటకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చిరి. ఫలితముగా వారి గృహములోని మెట్లు విరిగిపోయెను.

సైన్యము వెళ్లిన తరువాత హజ్రత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌తో “ నీవు నీ ఒంటెను వేగంగా పరుగెత్తించి మక్కా చేరుకొని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకున్నారు. వారు (స) ఈ విధముగా మోక్షమును కల్పించినారని మక్కా వారికి తెలుపమని” అనిరి. అందుకు అబూసుఫ్యాన్ నేను మక్కా వారికి మోక్షము కల్పించానని లోలోన ఆనంద పడసాగెను. కాని అతని భార్య హిందా ఇస్లాం ఆరంభకాలం నుండి ముస్లింల పట్ల ఈర్ష్య, ద్వేషములను ప్రదర్శిస్తుండెను. అవిశ్వాసి అయినను సాహసవంతురాలు. అబూసుఫ్యాన్ జరిగిన వృత్తాంతంను వినిపించగానే ఆమే ముందుకు వచ్చి తన భర్త గడ్డంను పట్టుకొని “ ఈ తెలివి తక్కువ ముసలివాడిని హతమార్చుము. తమ ఆత్మ గౌరవమును, నగర ప్రతిష్టను కాపాడుట కొరకు యుద్ధము చేయుచూ తమ ప్రాణాలను కూడ త్యాగం చేయాలని ఉత్సాహం నింపే బదులు మీకు శాంతి చేకూర్చుటకు రాయబారంను మోసకవచ్చెను” కావున ఇతడిని హతమార్చుమని రెచ్చగొట్టెను. ఆమే స్పందనను చూసి అబూసుఫ్యాన్ “ ఓ మూర్ఖపు మహిళ! ఇప్పుడు అంత సమయం మన వద్ద లేదు. వెళ్లి ముందు తమ తమ గృహాలలో దాచుకొమ్ము. నేను స్వయముగా వారి (స) సైన్యమును చూసి వచ్చాను. ఆ సైన్యమును ఎదురించు శక్తి అరబ్ మొత్తంలో ఏ జాతికి లేదు” అని నచ్చజెప్పెను. ఆ తరువాత అబూసుఫ్యాన్ శాంతి ప్రకటిత జాబితాలో ఉన్న ఆయా గృహాలను, ప్రాంతాలను, ప్రదేశాలను గూర్చి అందరికి వినబడునట్లు ప్రకటించెను. ప్రజలు ఆయా ప్రాంతాలవైపు, గృహాలవైపు వేగంగా పరుగెత్తిరి.

కేవలం 11 మంది పురుషులు, 4గురు స్త్రీలను గూర్చి మాత్రమే హత్యా నేరములు ఋజువయ్యేను. వారు యుద్ధ నేరస్తులుగా కూడ పరిగణించబడిరి. కావున వారినే హత్య చేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎందుకనగా వారు అవిశ్వాసము, జగడపు నేరస్తులే గాకా యుద్ధ నేరస్తులై ఉండిరి.

అంతేగాకా రసూలే కరీం సల్లల్లాము అలైహి వసల్లం ఈ సందర్భముగా మీతో ఎవరు యుద్ధమునకు దిగనిదే మీరు ఎవరితో యుద్ధము చేయూరాదని ఖాలిద్ బిన్ వలీద్(రజి) ను గట్టిగా ఆదేశించిరి. కాని ఖాలిద్ (రజి) నగరములో ప్రవేశించిన వైపు శాంతి ప్రకటన అందలేదు. ఆ ప్రాంత సైన్యము ఖాలిద్(రజి)ను ఎదుర్కొనినందున 24 మంది హతమార్చబడిరి. ఖాలిద్ (రజి) చాలా ఉత్సాహ భరిత స్వభావము గల వ్యక్తి. కనుక ఒకరు పరుగెత్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు జరిగిన వృత్తాంతమును వార్తగా అందించి వెంటనే ఖాలిద్‌ను అడ్డుకోవాలని లేనిచో మక్కా వారందరిని ఖాలిద్ హతమార్చినను హతమార్చవచ్చునని విన్నవించుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం వెంటనే ఖాలిద్‌ను పిలిపించి నేను యుద్ధము చేయకూడదని చెప్పలేదా? అని ప్రశ్నించిరి. అందుకు ఖాలిద్ (రజి) “ ఓ రసూలుల్లాహ్! మీరు వద్దని ఆజ్ఞాపించిరి, కాని ముందు వారు మాపై దాడి చేసిరి. బాణములు విసరడం మొదలు పెట్టిరి. నేను కొద్ది సమయం నిరీక్షించితిని. మీపై దాడి చేయు ఉద్దేశం మాకు లేదు. అలా చేయకూడదని కూడ చెప్పితిని. ఏ విధముగాను వారు మా మాట వినలేదు. అందుకే నేను వారితో యుద్ధం చేసితిని. ఫలితముగా అల్లాహ్ వారిని నలువైపులకు పారిపోవునట్లు చేసెను.

(తదుపరి సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz